www.vaarthavedhikasurya.com
RNI NO: TGTEL/25/A0305
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
SCAN ME
యాదాద్రి భువనగిరి | ఆదివారం 16, నవంబర్ 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 178 | పేజీలు: 08 | వెల: 5/

## సిఎం రేవంత్ రెడ్డితో విన్ గ్రూప్ ఆసియా సీఈవో భేటీ

- తెలంగాణలో పరిశ్రమ ఏర్పాటుకు విన్ గ్రూప్ ఆసక్తి

**హైదరాబాద్,నవంబర్15(వార్త వేదిక సూర్య):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో విన్ గ్రూప్ ఆసియా సీఈవో సమావేశమయ్యారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో ఉండగా, దేశ రాజధానిలో ముఖ్యమంత్రితో సీఈవో భేటీ అయ్యారు. తెలంగాణలో పరిశ్రమ ఏర్పాటు చేయడానికి విన్ గ్రూప్ ఆసక్తి కనబరిచింది. ఈవీలు, బ్యాటరీ స్టోరేజీ యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు విన్ గ్రూప్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. డిసెంబరు 8, 9 తేదీల్లో జరిగే తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌కు హాజరుకావాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారిని ఆహ్వానించారు.



## రాహుల్ గాంధీని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి బృందం



**హైదరాబాద్,నవంబర్14(వార్త వేదిక సూర్య):** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన వేళ సీఎం రేవంత్ రెడ్డి సహా ఆ పార్టీ కీలక నేతలు దిల్లీలో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానాన్ని కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని కలిసి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం గురించి వివరించారు. ఇంతటి ఘనవిజయానికి కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరినీ రాహుల్ అభినందించారు.మరోవైపు ముఖ్యమంత్రి బృందంతో పాటు వెళ్లిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ రాహుల్ గాంధీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నవీన్ మిగతా 2లో..

### ఎన్నిక వైపా? కాలయాపనా!

# దానం, కడియం దారెటు?

- పార్టీ ఫిరాయించిన విషయంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ నోటీసులకు సమాధానాలు ఇవ్వలేదు..
- విచారణకు హాజరుకాలేదు..
- ఇంతకీ కడియం శ్రీహరి, దానం నాగేందర్ వ్యూహం ఏంటి?





**హైదరాబాద్,నవంబర్15(వార్త వేదిక సూర్య):** బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించిన ఎమ్మెల్యేలలో దానం నాగేందర్, కడియం శ్రీహరి తీరు ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత దశలవారీగా పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆ పార్టీలోకి ఫిరాయించిన విషయం తెలిసిందే. ఈ పది మంది ఎమ్మెల్యేలలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూడా ఉన్నారు. ఈ పది మంది ఎమ్మెల్యేలపై సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ విచారణ చేపట్టారు. పది మంది ఎమ్మెల్యేలలో ఇప్పటి వరకు ఎనిమిది మంది ఎమ్మెల్యేలను రెండు దశల్లో విచారించారు. మిగిలిన ఇద్దరు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి విచారణకు హాజరుకాలేదు. స్పీకర్ నోటీసులకు ఈ ఇద్దరు ఎమ్మెల్యేలు జవాబు ఇవ్వలేదు. తాము సమాధానం ఇచ్చేందుకు సమయం కావాలని కోరినట్లు, ఈ మేరకు స్పీకర్ సానుకూలంగా స్పందించారని, సమయాన్ని బట్టి తమ స్పందన ఉంటుందని చెబుతూ వస్తున్నారు. ప్రస్తుతం ఎనిమిది ఎమ్మెల్యేలపై విచారణ శనివారానికి ముగిసింది. ఈ నేపథ్యంలో ఈ ఇద్దరు ఎమ్మెల్యేలు ఇంకా స్పందించక పోవడంలో 'మర్మమేమిటనే' చర్చ ప్రారంభమైంది. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల ఫలితాలు వెలువడి బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్న సందర్భం, రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితుల్లో ఈ ఇద్దరు ఎమ్మెల్యేల దారెటు అనే చర్చ సాగుతోంది.

### నిర్ణయంపై ఉత్కంఠ

శనివారం స్పీకర్ గడ్డం ప్రసాద్ తన చాంబర్‌లో భద్రాచలం, జగిత్యాల ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, సంజయ్ కుమార్ పిటిషన్‌లపై విచారించారు. తొలి విడతలో నలుగురు ఎమ్మెల్యేలు గూడెం మహిపాల్ రెడ్డి, కాలె యాదయ్య, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ప్రకాశ్ గౌడ్‌లను విచారించారు. రెండో విడతలో నలుగురు ఎమ్మెల్యేలు సంజయ్, పోచారం శ్రీనివాస్ రెడ్డి, తెల్లం వెంకట్రావు, అరికెపూడి గాంధీలను విచారించారు. అయితే అనర్హత అభియోగాలు ఎదుర్కొంటున్న మరో ఇద్దరు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి మాత్రం స్పీకర్ నోటిసులకు సమాధానం ఇవ్వలేదు. దీంతో ఈ ఇద్దరి అనర్హత అంశంపై విచారణ జరుగలేదు. నోటీసులకు స్పందించని ఇద్దరి ఎమ్మెల్యేల నిర్ణయం ఏ విధంగా ఉంటుందనే ఉత్సుకత రాజకీయవర్గాల్లో వ్యక్తమవుతోంది. మరో వైపు సోమవారం మిగతా 2లో..



### బీహారీలు మత విషాన్ని
# తిరస్కరించారు

- బీహార్ నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి
- అభివృద్ధి ఎజెండాను ఆమోదించారు
- కుల రాజకీయాలను తిరస్కరించింది
- సూరత్ బహిరంగ సభలో ప్రధాని మోదీ

**నర్మదా, నవంబర్15(వార్త వేదిక సూర్య):** వేల సంవత్సరాలుగా భారతదేశ చైతన్యంలో గిరిజనులు అంతర్భాగంగా ఉన్నారని స్వాతంత్ర్య ఉద్యమంలో ఆదివాసీలు అందించిన సహకారాన్ని దేశం మరచిపోదని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఆరు దశాబ్దాలుగా కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజన వర్గాల్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. గిరిజనుల ఆరాధ్యదైవం బిర్సాముండా పుట్టినరోజు సందర్భంగా గుజరాత్‌లోని నర్మదాలో జన్‌జాతీయ గౌరవ్‌దివస్ వేడుకల్లో ప్రధాని పాల్గొన్నారు. ఈ మేరకు మాట్లాడారు. మిగతా 2లో..



## 19న పీఎం కిసాన్
# నిధుల విడుదల

- 11కోట్ల రైతు కుటుంబాలకు లబ్ధి
- కేంద్ర మంత్రి చౌహాన్ వెల్లడి

**న్యూఢిల్లీ, నవంబర్15(వార్త వేదిక సూర్య):** దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం-కిసాన్) పథకం కింద 21వ విడత నిధులను ఈ నెల 19న విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ప్రధాని నరేంద్ర మోదీ ఈ నిధులను రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా బదిలీ చేస్తారని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఓ ప్రకటనలో తెలిపారు. అన్నదాతలకు పెట్టుబడి సాయం అందించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 2019 ఫిబ్రవరి మిగతా 2లో..

## 15 దేశాలకే శాశ్వత సభ్యత్వం ఎందుకు..?

- ఐరాసాలో సంస్కరణలు చేయాలి
- మరింత పారదర్శకంగా పని చేయాలి
- ఐరాసా భారత రాయబారి పర్వతనేని హరీశ్
- ఆఫ్రికా ఖండానికి శాశ్వత సభ్యత్వం కల్పించాలి



**న్యూఢిల్లీ, నవంబర్ 15 (వార్త వేదిక సూర్య):** ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సంస్కరణలు చేయాలని భారత్ మరోసారి డిమాండ్ చేసింది. భద్రతా మండలి అనుబంధ విభాగాలు, కమిటీలకు దేశాలను ఎంపిక చేసే ప్రక్రియలో మరింత పారదర్శకత అవసరమని పేర్కొంది. భద్రతా మండలి ఉగ్రవాద వ్యతిరేక కమిటీ వైస్ చైర్ హోదాతో పాటు తాలిబన్లపై ఆంక్షల కమిటీకి చైర్ హోదాలో పాకిస్థాన్ ఉండటాన్ని ఉద్దేశించి ఐరాసలోని భారత రాయబారి పర్వతనేని హరీశ్ పరోక్షంగా ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఐరాస మిగతా 2లో..

# 'ఏరో ఇంజిన్ రాజధాని'గా దిశగా అడుగులు

- 2030 నాటికి రాష్ట్రాన్ని ఆ దిశగా తీర్చిదిద్దుతాం
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**హైదరాబాద్,నవంబర్15(వార్త వేదిక సూర్య):** గచ్చిబౌలి ఐఎస్బీ లో సమ్మిట్‌ను కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్, ఐఎస్‌బీ, ముంజాల్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ కలిసి నిర్వహించిన 'ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ సమ్మిట్‌కు తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలలో ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న వేగవంతమైన మార్పులను తెలంగాణ తనకు అనుకూలంగా మార్చుకునే దిశగా పనిచేస్తుందన్నారు. ప్రపంచంలో గ్లోబల్ సప్లై చెయిన్ ఒత్తిడికి గురవుతున్న సందర్భంలో నమ్మకమైన తయారీ కేంద్రాల కోసం ప్రపంచం భారత్ వైపు చూస్తోందని, ఇది తెలంగాణకు పెద్ద అవకాశమని అన్నారు. గతేడాది దేశ రక్షణ ఉత్పత్తుల విలువ రూ.1.5 లక్షల కోట్లను దాటడం, మిగతా 2లో..




### నౌగాం పోలీస్ స్టేషన్‌లో పేలుడు..
# 9 మంది మృతి

- పేలుడు పదార్థాలు పరిశీలిస్తుండగా ప్రమాదం
- ఫోరెన్సిక్ నిపుణలకు కేసు అప్పగింత
- జమ్ము కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభాత్

**శ్రీనగర్,నవంబర్15(వార్త వేదిక సూర్య):** జమ్మూకశ్మీర్ ఫరీదాబాద్‌లో శుక్రవారం అర్ధరాత్రి భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో మొత్తం తొమ్మండుగురు మృతి చెందగా 27 మందికి తీవ్రగాయాలయ్యాయి. పేలుడు దాటికి నౌగాం పోలీస్ స్టేషన్‌లో పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఫరీదాబాద్‌లో ఇటీవల స్వాధీనం చేసుకున్న అమ్మోనియం నైట్రేట్ నిల్వల శాంపిల్స్‌ను పరిశీలిస్తుండగా మిగతా 2లో..





### తెలంగాణ హైకోర్టు
# వెబ్‌సైట్ హ్యాక్

- పోలీసులకు ఫిర్యాదు చేసిన రిజిస్ట్రార్
- సీపీ సజ్జనార్ ఫేస్‌బుక్ ఖాతా హ్యాక్

**హైదరాబాద్,నవంబర్14(వార్త వేదిక సూర్య):** తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్‌ను సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేశారు. ఆర్డర్ కాపీలు డౌన్‌లోడ్ చేస్తుండగా ఆన్‌లైన్ బెట్టింగ్ సైట్ తెరచుకుంది. వెబ్‌సైట్ హ్యాకింగ్‌పై హైకోర్టు రిజిస్ట్రార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పీడీఎఫ్ ఫైల్స్‌కు బదులుగా బీడీజీ స్లాట్ బెట్టింగ్ సైట్ వస్తోందని ఫిర్యాదులో పేర్కొన్నారు. హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్‌పై సైబర్ క్రైమ్ పోలీసులు కేసు మిగతా 2లో..

### బీఆర్ఎస్ ఓటమికి
# హరీష్ రావు కుట్రలు

- హరీష్ రావు పార్టీకి మోసం చేస్తున్నాడు
- మరో బాంబు పేల్చిన కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్,నవంబర్15(వార్త వేదిక సూర్య):** ఇటీవల జూబ్లిహిల్స్ బై పోల్స్ లో బీఆర్ ఓటమి చెందిన విషయం తెలిసిందే.ఈ క్రమంలో దీనిపై కల్వకుంట్ల కవిత మరోసారి రియాక్ట్ అయ్యారు. ఇప్పటికే ఈ ఎన్నికలపై కర్మ ఎవరిని వదలోదు అంటూ.. తన సోషల్ మీడియా అకౌంట్‌లో కవిత ట్వీట్ పెట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా.. మిగతా 2లో..



### విజయం తలకెక్కి
# రెచ్చిపోతున్నారు..!

- బీఆర్ఎస్ కార్యకర్తపై కాంగ్రెస్ గూండాల దాడి
- మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం

**హైదరాబాద్,నవంబర్15(వార్త వేదిక సూర్య):** విజయం తలకెక్కి విచ్చలవిడిగా కాంగ్రెస్ గూండాలు రెచ్చిపోతున్నారు. గెలిచి ఒక రోజు కూడా కాకముందే ప్రత్యర్థి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండించిన మాజీ మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ గూండాలకు వార్నింగ్ ఇచ్చారు. దాడికి గురయిన కార్యకర్త కుటుంబాన్ని కేటీఆర్ పరామర్శించారు. కాంగ్రెస్ చేస్తున్న రౌడీయిజాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని.. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ప్రకటించారు. గులాబీ కార్యకర్తపై జరిగిన దాడికి కాంగ్రెస్ బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త రాకేశ్‌పై కాంగ్రెస్ గూండాలు దాడి చేయడంతో శనివారం కార్యకర్తను పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌తో కలిసి మాజీ మంత్రి కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ గూండాయిజంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యకర్తపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. దొంగ ఓట్లు, గూండా గిరి చేసి, డబ్బులు పంచి కాంగ్రెస్ గెలిచిందని కేటీఆర్ పునరుద్ఘాటించారు.తాను అహంకారం తగ్గించుకోవాలన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ.. 'ఎవరిదీ అహంకారమో ప్రజలు గమనిస్తున్నారు. విజయ గర్వంతో నిన్న ఊరేగింపు తీశారు. మేము మిగతా 2లో..



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## రాహుల్ గాంధీని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి బృందం

(మొదటి పేజీ తరువాయి)

యాదవ్‌కు రాహుల్ గాంధీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ తదితరులు పాల్గొన్నారు. ఈ భేటీలో రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చకు వచ్చినట్లుగా తెలుస్తోంది.

## 'ఏరో ఇంజిన్ రాజధాని'గా దిశగా అడుగులు

(మొదటి పేజీ తరువాయి)

రక్షణ ఎగుమతులు 12 శాతం వృద్ధి నమోదు చేయడం దేశ శక్తిని సూచిస్తోందని వివరించారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంలో ఏరోస్పేస్, డిఫెన్స్ రంగం కీలక భాగం కానుందని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో 25కి పైగా అంతర్జాతీయ, జాతీయ ఏరోస్పేస్ డిఫెన్స్ కంపెనీలు, 1,500కి పైగా ఎంఎస్ఎంఈలు తెలంగాణ బ్రాండ్‌ను ప్రపంచానికి తీసుకెళ్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ఏరోస్పేస్ ఎగుమతుల విలువ 2023-24లో రూ.15,900 కోట్లుగా ఉండగా, 2024-25లో తొలి తొమ్మిది నెలల్లోనే రూ.30,742 కోట్లకు పెరగడం ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాల విజయాన్ని చూపిస్తోందని మంత్రి చెప్పారు. ఆదిభట్లలో టాటా, సాఫ్రాన్ రూ.425 కోట్ల విలువైన యంత్రాంగం ఇటీవల ప్రారంభమైందని, త్వరలోనే జేఎస్‌డబ్ల్యూ డిఫెన్స్ రూ.800 కోట్లతో యూఏవీ తయారీ కేంద్రం, ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ రూ.500 కోట్లతో డిఫెన్స్ ఫెసిలిటీ కూడా ప్రారంభం కానున్నాయని వెల్లడించారు. ఇంకా పలువురు దిగ్గజ సంస్థలు తెలంగాణలో పెట్టుబడులపై ఆసక్తి చూపుతున్నాయని మంత్రి తెలిపారు.

## దానం, కడియం దారెటు?

(మొదటి పేజీ తరువాయి)

సుప్రీంకోర్టులో అనర్హత పిటిషన్ పై విచారణ ఉన్న నేపథ్యంలో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

### ఎన్నికల వైపా? కాలాయాపన?

దానం నాగేందర్, కడియం శ్రీహరి ఈ ఫిరాయింపుల వ్యవహారంపై స్పష్టమైన అవగాహనతో అడుగులువేస్తున్నట్లు భావిస్తున్నారు. ముందు జాగ్రత్తతో పాటు ముందస్తు వ్యూహంతో ఉన్నట్లు చర్చసాగుతోంది. బీఆర్ఎస్ నుంచి ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్ లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచి ఓటమిపాలయ్యారు. దీంతో ఆయన కాంగ్రెస్ ముద్ర నుంచి తప్పించుకునేందుకు అవకాశం తక్కువనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇక స్టేషన్ ఘన్ పూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీ ఎంపీగా తన కుమార్తె కడియం కావ్య బరిలో నిలిచినప్పుడు పూర్తి బాధ్యతలు తీసుకున్నారు. కాంగ్రెస్ సమావేశాలు, సభల్లో పాల్గొన్నారు. ఇప్పటికీ ఆయన కాంగ్రెస్ పార్టీ ఆఫీసుల్లో మీటింగులు నిర్వహిస్తున్నారు. దీంతో ఆయనకు కూడా కాంగ్రెస్ ముద్ర నుంచి తప్పించుకునేందుకు అవకాశం లేదనే వాదన వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో 'సాగదీత' దోరణితో కలిసివచ్చినంత కాలం కానిచ్చి ఆ తర్వాత పరిస్థితి విషమించి, కోర్టుల నిర్ణయం, స్పీకర్ వేటు పడే అవకాశం ఉంటే 'ముందస్తు' రాజీనామాకు సైతం మానసికంగా సిద్ధంగా ఉన్నట్లు చెబుతున్నారు. ఇది కాకుండా కాలం కలిసొచ్చి ప్రస్తుత పది మందికి తోడు 'శాసనసభా పక్ష విలీనానికి' అవసరమైన ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి ఫిరాయిస్తే ఎవరూ రాజీనామా చేయాల్సిన అవసరం ఉండదనే మరో ప్లాన్‌తో ఉన్నట్లు చెబుతున్నారు. తాజాగా జూబ్లీ హిల్స్ ఎన్నికల విజయం నేపథ్యంలో బీఆర్ఎస్ నుంచి మరి కొంత మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారనే ప్రచారం అప్పుడే మొదలైంది. ఇది నిజమైతే ఎన్నికలు రాకుండానే పార్టీ మారేందుకు రాజమార్గం ఏర్పడుతోందంటున్నారు. ఉప ఎన్నికల వ్యూహంతోనే తమ నియోజకవర్గాల్లో అభివృద్ధికి నిధులు తెచ్చి పనులు చేస్తున్నట్లు చెబుతున్నారు. ముఖ్యంగా కడియం లాంటి వారు తమ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. ఉప ఎన్నిక అనివార్యమైతే ఈ అభివృద్ధియే తమ విజయానికి దోహదం చేస్తుందనే భరోసాతో ఉన్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ కూడా కడియం లాంటి వారికి నిధులు భారీగా కేటాయిస్తున్నారు. తాజా జూబ్లీ ఎన్నికల గెలుపు వీరిలో మరింత ఆత్మవిశ్వాసాన్ని పెంచినట్లు చెబుతున్నారు. రాజీనామా తప్పనిసరైతే రాష్ట్రంలో మరో ఉప ఎన్నిక వచ్చే అవకాశం లేకపోలేదంటున్నారు. రాజకీయాల్లో తలపండిన నాయకులు కావడంతో ఆచితూచి అడుగులేస్తున్నారు.

## అనుమతి ఉన్న బెట్టింగ్ యాప్ అని ప్రచారం చేశాను

### సినీ నటుడు రానా దగ్గుబాటి వెల్లడి

### బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం కేసులో సిట్ విచారణ

హైదరాబాద్,నవంబర్14(వార్త వేదిక సూర్య): హైదరాబాద్‌లోని సీఐడీ కార్యాలయంలో సినీ నటుడు రానా దగ్గుబాటి సిట్ విచారణకు హాజరయ్యారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ చేసింది. ఇవాళ సీఐడీ సిట్ విచారణకు యాంకర్ విష్ణుప్రియ సైతం వచ్చారు. బెట్టింగ్ యాప్ ప్రచారానికి సంబంధించి విష్ణుప్రియను సిట్ అధికారులు ప్రశ్నించారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రచారంకేసులో రానాను



దాదాపు గంటన్నర పాటు సీఐడీ అధికారులు పలు కోణాల్లో ప్రశ్నించినట్లు ప్రశ్నించారు. అనుమతి ఉన్న యాప్ అని తెలిశాకే ప్రచారం చేశానట్లు రానా అధికారులకు చెప్పినట్లు తెలిపారు. ఆ యాప్ గురించి తన న్యాయ బృందం విచారణ చేసిందని వెల్లడించారు. దీనిపై సీఐడీ అధికారులకు పూర్తిగా వివరించినట్లు పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రముఖ సినీతారలు, సెలబ్రిటీలు పెద్ద ఎత్తున ప్రచారం కల్పించడంతో పలువురు యువకులు వాటికి బానిసలై ప్రాణాలు పోగొట్టుకున్నారంటూ పలు పోలీస్‌స్టేషన్‌లలో కేసులు నమోదయ్యాయి. దీంతో వాటి విచారణకు తెలంగాణ సీఐడీ అదనపు డీజీపీ నేతృత్వంలో ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆయా కేసుల్లో విజయ్ దేవరకొండతో పాటు సినీ నటులు రానా దగ్గుబాటి, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి, విష్ణుప్రియ, సిరి హనుమంత్ సహా మొత్తం 29 మంది నిందితులుగా ఉన్నారు. ఇప్పటికే పలువురు సెలబ్రెటీలను సిట్ అధికారులు విచారణ చేశారు. అందులో విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్‌ను సిట్ ప్రశ్నించిన సంగతి తెలిసిందే.

## మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ..

### లొంగిపోయిన కీలక నేత ఆజాద్

హైదరాబాద్,నవంబర్15 (వార్త వేదిక సూర్య): మావోయిస్టు పార్టీకి తెలంగాణలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ కీలక నేత, భద్రాద్రి కొత్తగూడెం ఏరియా కమిటీ కార్యదర్శి ఆజాద్ అలియాస్ సాంబయ్య పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఆయనతో పాటు మరికొంతమంది కేడర్ కూడా జనజీవన స్రవంతిలో కలిసినట్లు సమాచారం. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మావోయిస్టులకు ఓ పిలుపునిచ్చారు. చర్చలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, పౌర సమాజంలో కలిసిపోవాలని ఆయన కోరారు. ఈ నేపథ్యంలోనే ఆజాద్ లొంగుబాటు నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే, ఈ విషయాన్ని పోలీసులు ఇంకా అధికారికంగా ధ్రువీకరించలేదు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం మొద్దులగూడెం గ్రామానికి చెందిన సాంబయ్య, 1995లో అజ్ఞాతంలోకి వెళ్లారు. గతంలో రాష్ట్ర కమిటీ సభ్యుడిగా కూడా పనిచేశారు. ఆయన తలపై ప్రభుత్వం రూ. 20 లక్షల రివార్డును ప్రకటించింది. ఆజాద్ లొంగుబాటుకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడయ్యే అవకాశం ఉంది.



## బీఆర్ఎస్ ఓటమికి హరీష్ రావు కుట్రలు

(మొదటి పేజీ తరువాయి)

మరోసారి కల్వకుంట్ల కవిత మెదక్ పర్యటనలో బీఆర్ఎస్ ఓటమికి మాజీ మంత్రి హరీష్ రావు కుట్రలు చేశారని సంచలన వ్యాఖ్యలుచేశారు. జూబ్లిహిల్స్ బై పోల్స్ వేళ.. కొంత మంది ఇండిపెండెంట్ లు తన దగ్గరకు వచ్చి ఎవరికి మద్దతు ఇవ్వాలో అడిగారన్నారు. దీనికి తాను.. మీ ఇష్టమని వారికే వదిలేశానని చెప్పారు. అదే విధంగా.. వారంతా మరల హరీష్ రావును కలిసినా అదే మాట చెప్పారని తనకు తెలిసిందన్నారు. హరీష్ రావు పార్టీలో ఉంటూ.. బీఆర్ఎస్ ను మోసం చేశాడన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించి 12 ఏళ్లు అయినా మెదక్ జిల్లా ప్రజల బతుకులు మారలేదన్నారు మెదక్ జిల్లాలో జరిగే అరాచకాలు కేసీఆర్‌కు ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా.. గ్రూప్ వన్ ఉద్యోగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోందని ఫైర్ అయ్యారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు లతో సహా పలువురు బీఆర్ఎస్ నాయకులపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియాను వదిలేసి ప్రజల్లోకి వెళ్లి వారి బాధలను, సమస్యల్ని తెలుసుకోవాలన్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ప్రచారంను నమ్ముకుని ఈ రోజు జూబ్లిహిల్స్ ఉపఎన్నికల్లో ఓడిపోయిందన్నారు. అదే విధంగా.. బీఆర్ఎస్ నేతలు జగదీశ్‌రెడ్డి, మదన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నిరంజన్ రెడ్డిలు గతంలో ఎలా ఉండేవారని.. ఇప్పుడు వందల కోట్లు ఎలా సంపాదించారని ఏకిపారేశారు. బీఆర్ఎస్ నేతలు ఆస్తులు పెంచుకున్నారే కానీ... కేడర్‌ను మాత్రం పెంచుకోలేదని విమర్శలు గుప్పించారు. మరోవైపు.. హరీష్ రావు..రైతుల్ని కూడా బలిపశువును చేస్తున్నారని ఎద్దేవా చేశారు. హరీశ్‌రావు ఫాంహౌజ్ ఆ సమీపంలో రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ ను మార్చారని ఎద్దేవా చేశారు. వీళ్లు చేసే అరాచకాల వల్లే బీఆర్ఎస్ కు ఈ గతి పట్టిందని కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు తప్పిదాల వల్ల.. కొల్చారం, పాపన్నపేట మండలాల్లోని పలు గ్రామాల్లో భూములు బీడు బారిపోతున్నాయన్నారు. మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలని, మెదక్‌లో ఎలాంటి సౌకర్యాలు లేవని మెడికల్ సీట్లను సీఎం రేవంత్‌రెడ్డి తన స్వగ్రామం కొడంగల్‌కు తీసుకెళ్లారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ తో మెదక్ జిల్లారైతులకు చుక్క నీరుకూడా లభించలేదన్నారు. హరీశ్‌రావు బినామీలు, వారి కంపెనీలతో సీఎం రేవంత్‌రెడ్డికు సంబంధాలు ఉన్నాయని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణలో ప్రశ్నించే శక్తిగా జాగృతి పనిచేస్తునే ఉంటుందని కల్వకుంట్ల కవిత తెల్చి చెప్పారు.

## విజయం తలకెక్కి రెచ్చిపోతున్నారు..!

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నో ఎన్నికలు గెలిచాము. పార్టీ గుర్తును గాడిదకి ఎక్కించి ఊరేగింపు చేశామా' అని ప్రశ్నించారు. ఒక్క ఎన్నికలో గెలిస్తేనే ఇంత మీడిసిపడితే.. గతంలో తాము ఎన్నో ఎన్నికలు గెలిచామని.. కానీ ఏనాడూ ఇలా వికృతంగా చేయలేదని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఓటమిపై మంగళవారం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తామని.. ఓటమిపై కారణాలు విశ్లేషిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ గుండాయిజం మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. తాను అహంకారం తగ్గించుకోవాలన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ 'ఎవరిదీ అహంకారమో ప్రజలు గమనిస్తున్నారు. విజయ గర్వంతో నిన్న ఊరేగింపు తీశారు. మేము ఎన్నో ఎన్నికలు గెలిచాము. పార్టీ గుర్తును గాడిదకి ఎక్కించి ఊరేగింపు చేశామా' అని ప్రశ్నించారు. ఒక్క ఎన్నికలో గెలిస్తేనే ఇంత మీడిసిపడితే.. గతంలో తాము ఎన్నో ఎన్నికలు గెలిచామని.. కానీ ఏనాడూ ఇలా వికృతంగా చేయలేదని గుర్తుచేశారు.

జూబ్లీహిల్స్ ఓటమిపై మంగళవారం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తామని.. ఓటమిపై కారణాలు విశ్లేషిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ గుండాయిజం మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.



## 15 దేశాలకే శాశ్వత సభ్యత్వం ఎందుకు..?

(మొదటి పేజీ తరువాయి)

భద్రతామండలి పని విధానాల'పై న్యూయార్క్‌లోని ఐరాస ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన బహిరంగ చర్చలో ఆయన ప్రసంగించారు. అనుబంధ విభాగాలు, కమిటీల్లోని కీలక హోదాలకు దేశాలను ఎంపిక చేసే అవకాశాన్ని స్వప్రయోజనాలు, సంకుచిత భావనల కోసం పాకులాడే భద్రతా మండలి సభ్యదేశాలకు ఇవ్వకూడదని అన్నారు. స్వార్థపూరిత ఆలోచనలు కలిగిన దేశాలకు ఐరాస భద్రతా మండలిలో చోటు లేకుండా చేస్తేనే, దాని అసలు లక్ష్యాలు నెరవేరుతాయని పర్వతనేని హరీశ్ అన్నారు. భద్రతా మండలి అనుబంధ విభాగాలు, కమిటీల్లో ఉండే దేశాల భుజస్కంధాలపై కీలకమైన బాధ్యతలు ఉంటాయన్నారు. ప్రపంచ శాంతి భద్రతల నిర్వహణ అనే పెద్ద బాధ్యత భద్రతామండలి భుజాలపై ఉన్నప్పటికీ, అందులో 15 దేశాలకే శాశ్వత సభ్యత్వం ఉండటంపై పర్వతనేని హరీశ్ ఆందోళన వ్యక్తం చేశారు. భద్రతామండలి శాశ్వత సభ్యదేశాల సంఖ్యను మరింత పెంచితే, దాని పనితీరు మరింత ప్రభావవంతంగా, జవాబుదారీగా, పారదర్శకంగా ఉంటుందన్నారు. భద్రతామండలి ఆధ్వర్యంలోని ఐరాస శాంతి పరిరక్షణ దళాలకు పెద్దసంఖ్యలో బలగాలను భారత్ సమకూరుస్తోందని ఆయన గుర్తు చేశారు. ఐరాస శాంతి పరిరక్షణ దళాల నిర్వహణపై అదనపు భారాన్ని మోపేలా ఉండే 'క్రిస్మస్ ట్రీ మ్యాన్‌డేట్'కు బదులుగా సాదాసీదాగా ఉండే 'వెనీలా మ్యాన్‌డేట్'కు మారిపోవడం మంచిదన్నారు. ఐరాస శాంతి పరిరక్షణ దళాలకు బలగాలను అందించే స్థాయిని బట్టి దేశాలకు ఇన్‌పుట్ నిధుల కేటాయింపును పెంచాలని ఆయన కోరారు."ఐరాస భద్రతా మండలి నిర్మాణ స్వరూపానికి కాలం చెల్లింది. ప్రస్తుత భౌగోళికపరమైన వాస్తవికతలు, అంతగా ప్రాతినిధ్యం దక్కని ప్రాంతాలకు, ఖండాలకు మండలిలో శాశ్వత సభ్యత్వం ఇవ్వాలి. ఆఫ్రికా ఖండానికి ఆ అవకాశమిస్తే భారత్ తప్పకుండా సహకరిస్తుంది. చాలా ప్రపంచ దేశాలు కూడా ఇదే కోరుకుంటున్నాయి. యావత్ ప్రపంచాన్ని కలుపుకుపోయే, సమర్థమైన భద్రతా మండలిని ప్రపంచం కోరుకుంటోంది. ఇప్పటిదాకా భద్రతామండలిలో ఆఫ్రికాకు చాలా అన్యాయం జరిగింది. ఆ ఖండానికి సముచిత స్థానం దక్కలేదు. మండలిలోని 10 తాత్కాలిక సభ్యదేశాల్లో మూడు దేశాలు ఆఫ్రికా ఖండం నుంచే ఉంటున్నాయి. దీనివల్ల ఆఫ్రికాకు ఎలాంటి ప్రయోజనం దక్కదు. ఆ ఖండానికి భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వం లభిస్తేనే అసలైన న్యాయం జరిగినట్టుగా భావిస్తాం" అని పర్వతనేని హరీశ్ పేర్కొన్నారు."భద్రతా మండలి పరిశీలనకు వచ్చే అంతర్జాతీయ అంశాలపై నిర్ణీత గడువుల్లోగా సమీక్షలు పూర్తయ్యేలా చూడాలి. భద్రతా మండలి అనుబంధ విభాగాల పనితీరులోనూ పారదర్శకతను పెంచాలి. ఐరాసలోని ఇతర విభాగాలతో పాటు ఐరాస సర్వసభ్య సమావేశంతో 'మండలి' సమన్వయం పెరగాలి. కొన్ని అంశాలను చర్చ కోసం లిస్టింగ్ చేయమని భద్రతామండలిని పలు దేశాలు కోరుతుంటాయి. కానీ ఆ విన్నపాలు తిరస్కరణకు గురవుతుంటాయి. ఇలా ఎందుకు జరిగిందనే కారణాన్ని తెలుసుకునే అవకాశం మండలి సభ్య దేశాలకు మినహా ఇతర దేశాలకు ఉండకపోవడం సరికాదు. ఐరాస భద్రతా మండలి వార్షిక నివేదికపై ఐరాస సర్వసభ్య సమావేశంలో నామమాత్రపు చర్చ జరిపి వదిలేయకూడదు. ఆ నివేదికను మండలి పనితీరుకు గీటురాయిగా పరిగణించాలి. నివేదికను ఆ కోణంలోనే విశ్లేషణాత్మకంగా తయారు చేయించాలి" అని పర్వతనేని హరీశ్ కోరారు.

## బీహారీలు మత విషాన్ని తిరస్కరించారు

(మొదటి పేజీ తరువాయి)

'గతంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనులను వదిలేశారు. ఆ కారణంగా విద్య, పోషకాహార లోపం కొనసాగి, ఆ ప్రాంతాలు దురదృష్టానికి గుర్తింపుగా మారాయి. ఆదివాసీ ప్రాంతంలో సికిల్‌సెల్



వ్యాధి ప్రమాదకరంగా మారింది. దీన్ని ఎదుర్కొనేందుకు గిరిజనప్రాంతాల్లో డిస్పెన్సరీలు, మెడికల్ సెంటర్లు, ఆస్పత్రుల సంఖ్యను పెంచాం. దేశంలో 6కోట్ల మంది ఆదివాసీలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాం. కొత్త జాతీయ విద్యావిధానం కింద స్థానిక భాషల్లో చదువుకునే సౌకర్యం కల్పించాం. గిరిజన సమాజానికి చెందిన పిల్లలు కేవలం భాష కారణంగా పేదవారిగా మారేవారు. ఇప్పుడు స్థానిక భాషల్లో చదువుకుని ముందుకు సాగుతున్నారు. దేశాభివృద్ధిలో వీలైనంత ఎక్కువగా పాల్గొంటున్నారు.గిరిజన సమాజం నుంచి అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు ఉద్భవించారు. వారు స్వేచ్ఛా జ్యోతిని ముందుకు తీసుకెళ్లారు. గిరిజన సమాజం స్వేచ్ఛ కోసం తన రక్తాన్ని చిందించింది. కానీ వారి సహకారాన్ని విస్మరించిన ఘనత కొన్ని కుటుంబాలకే దక్కుతుంది. ఈ వైఖరి కారణంగా, 2014 కి ముందు భగవాన్ బిర్సా ముండాను ఎవరూ గుర్తుంచుకోలేదు. స్వాతంత్ర్య ఉద్యమంలో గిరిజన సమాజాల సహకారాన్ని మనం మరచిపోలేం. గిరిజనల సంక్షేమానికి బీజేపీ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. మౌలిక సదుపాయాలను కల్పిస్తోంది. రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్ సీఎంలు సహా పలువురు కేంద్రమంత్రులు, గవర్నర్లు ఆదివాసీలే. ఇటీవల క్రికెట్ ప్రపంచ కప్ గెలిచిన మహిళా జట్టులో ఒక గిరిజన క్రీడాకారిణి ఉంది' అని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. అంతకుముందు, ఆ తర్వాత దేశంలో నిర్మితమవుతున్న తొలి బుల్లెట్ రైల్వే కారిడార్ ప్రాజెక్టును ప్రధాని నరేంద్రమోదీ పరిశీలించారు. సూరత్‌లోని అంత్రోలి ప్రాంతం దగ్గర నిర్మాణంలో బుల్లెట్ రైల్వే ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించారు. 508కిలోమీటర్ల ఈ కారిడర్‌ను త్వరలో అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఇది అందుబాటులోకి వస్తే ముంబయి-అహ్మదాబాద్ మధ్య ప్రయాణాన్ని దాదాపు రెండు గంటల పాటు తగ్గించనుంది. అనంతరం ప్రధాని మోదీ నర్మదా జిల్లాలోని దేదియాపాడాలో పర్యటించారు. గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు బీర్సా ముండా 150వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. సగ్బరాలోని దేవ్‌మోగ్రా గ్రామంలో గిరిజనుల కుల దేవత పందోరి మాత ఆలయంలో మోదీ పూజలు నిర్వహించారు. అనంతరం రూ.9,700 కోట్ల వ్యయంతో కూడిన పలు మౌలిక సదుపాయాలు, అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపన చేశారు.



## నౌగాం పోలీస్ స్టేషన్‌లో పేలుడు.. 9 మంది మృతి

(మొదటి పేజీ తరువాయి)

పేలుడు జరిగినట్లు తెలుస్తోంది. ఢిల్లీ ఉగ్రదాడిపై దేశవ్యాప్తంగా జరుగుతున్న దర్యాప్తులో నౌగామ్ పోలీసులు అనుమానిత ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఈ క్రమంలో ఫరీదాబాద్‌లోని ఓ ఇంట్లో ఇటీవల సోదాలు నిర్వహించిన పోలీసులు.. 360 కిలోల పేలుడు పదార్థాలను గుర్తించారు. అలాగే పలు ఆయుధాలు కూడా బయటపడడంతో అన్నింటినీ స్వాధీనం చేసుకుని, నౌగామ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయితే శుక్రవారం అర్ధరాత్రి పేలుడు పదార్థాల నుంచి నమూనాలను సేకరిస్తుండగా.. ప్రమాదవశాత్తు పేలుడు సంభవించింది. పేలుడు దాటికి మృతదేహాల విడిభాగాలు. సుమారు 300 మీటర్ల దూరం వరకూ ఎగిరి పడ్డాయి. చనిపోయిన వారి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు చెబుతున్నారు. ఈ ఘటనలో మొత్తం 24 మంది పోలీసులు, ముగ్గురు స్థానికులు గాయపడినట్లు తెలిపారు. వారంతా ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నట్లు ఉన్నతాధికారులు చెబుతున్నారు.

## తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్

(మొదటి పేజీ తరువాయి)

నమోదు చేశారు. తన పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా సృష్టించారని, ఆపదలో ఉన్నానని డబ్బు పంపాలని మెసేజ్ లు పంపిస్తున్నారని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. ఇప్పటికే ఒక స్నేహితుడు రూ.20 వేలు పంపి మోసపోయారన్నారు. డబ్బు పంపాలన్న మెసేజ్‌లు ఎవరూ నమ్మవద్దని సూచించారు. అనుమానాస్పద లింకులు, మెసేజ్‌లు, వీడియో కాల్స్ బ్లాక్ చేయాలని కోరారు. ఆయా సైట్లు బ్లాక్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ మోసాలపై 1930 ఫిర్యాదు చేయాలని సీపీ సజ్జనార్ సూచించారు. నా పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా సృష్టించారు. ఆపదలో ఉన్నానని, డబ్బు పంపాలని మెసేజ్‌లు పంపిస్తున్నారు. ఇప్పటికే ఒక స్నేహితుడు రూ.20 వేలు పంపి మోసపోయారు. డబ్బు పంపాలన్న మెసేజ్‌లు ఎవరూ నమ్మవద్దు. అనుమానాస్పద లింకులు, మెసేజ్‌లు, వీడియో కాల్స్ బ్లాక్ చేయాలి. ఆయా సైట్లు బ్లాక్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలని అన్నారు.

## 19న పీఎం కిసాన్ నిధుల విడుదల

(మొదటి పేజీ తరువాయి)

24న పీఎం-కిసాన్ పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా అర్హులైన ప్రతి రైతు కుటుంబానికి ఏటా మూడు విడతల్లో రూ.6,000 ఆర్థిక సాయం అందుతోంది. ఇప్పటివరకు 20 విడతల్లో దేశవ్యాప్తంగా 11 కోట్లకు పైగా రైతు కుటుంబాలకు రూ.3.70 లక్షల కోట్లకు పైగా నిధులను పంపిణీ చేసినట్లు కేంద్రం వెల్లడించింది. ఈ పథకం ప్రయోజనాలు పొందాలంటే రైతుల భూమి వివరాలు తప్పనిసరిగా పీఎం-కిసాన్ పోర్టల్‌లో నమోదై ఉండాలి. అలాగే, బ్యాంకు ఖాతాకు ఆధార్ అనుసంధానం కూడా తప్పనిసరి. ఈ నిబంధనలు పాటించిన రైతులకే 21వ విడత నిధులు వారి ఖాతాల్లో జమ అవుతాయి.

## కూరగాయల సాగుకు ప్రోత్సాహం

### కొత్తగా 10 వేల ఎకరాల్లో సాగు

### రైతులపై రూ.9,600 నేరుగా సబ్సిడీ

### రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు!

హైదరాబాద్,నవంబర్15(వార్త వేదిక సూర్య): రైతులకు ఇది నిజంగా గుడ్ న్యూస్ అని చెప్పాలి. రాష్ట్రంలో కూరగాయల కొరతను తగ్గిస్తూ స్థానిక అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి కొత్తగా 10 వేల ఎకరాల్లో కూరగాయల సాగును ప్రోత్సహించేందుకు నిర్ణయం తీసుకుంది. రైతులపై భారం తగ్గించేందుకు ఎకరాకు రూ.9,600 సబ్సిడీని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 1.35 లక్షల ఎకరాల్లో 14.64 లక్షల టన్నుల కూరగాయల ఉత్పత్తి జరుగుతోంది. అయితే రాష్ట్రంలో దాదాపు 26 లక్షల టన్నుల కూరగాయల ఉత్పత్తి అవసరముంది. వ్యవసాయ విశ్వవిద్యాలయ సర్వే ప్రకారం.. 12.68 లక్షల టన్నుల లోటు ఉత్పత్తి ఉందని, ఈ లోటును పూడ్చేందుకు ప్రతి ఏడాది 10 వేల ఎకరాల్లో అదనపు సాగు చేపట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఉద్యానశాఖ అంచనా ప్రకారం ఎకరానికి విత్తనాలు, నారు, ఎరువులు, పురుగుమందులు, పోషక యాజమాన్యం వంటి ఖర్చులు కలిపి రూ.24,000 వరకూ ఉంటాయి. అందులో 40% సబ్సిడీగా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడంతో రైతులకు రూ.9,600 మద్దతు లభిస్తుంది. ఒక్కో రైతు గరిష్ఠంగా 2.5 ఎకరాల వరకు ఈ సబ్సిడీ పొందవచ్చు. టమాట, వంకాయ, బెండకాయ, క్యాబేజీ, కాలీఫ్లవర్, మిర్చి, బీర, క్యాప్సికం, చిక్కుడు, కాకర, దొండ, సొరకాయ వంటి పంటలు వేసే రైతులు స్థానిక ఉద్యానశాఖ అధికారుల వద్ద దరఖాస్తు చేసుకోవాలి. ఎంపికైన తర్వాత సాగు ప్రారంభించిన వెంటనే ఉద్యానశాఖ గుర్తించిన నర్సరీల నుంచి నారు-విత్తనాలు కొనుగోలు చేస్తే, వారికి సబ్సిడీ మొత్తాన్ని నేరుగా ఖాతాలో జమ చేస్తారు. సిద్దిపేట ములుగు, హైదరాబాద్ జీడిమెట్లలో ఉన్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నర్సరీలు ఈ ప్రాజెక్ట్ కోసం నాట్లు సిద్ధం చేస్తున్నాయి. రైతులకు అవసరమైన విత్తనాలను కూడా ప్రభుత్వం తక్కువ ధరకు అందిస్తుంది.






## నూతన విరాట్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవం

**- ఎం.పీ. ఈటల రాజేందర్**

**ఎల్ బి నగర్,నవంబర్ 15 (వార్త వేదిక సూర్య):** హస్తినాపురంలోని నూతన విరాట్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి రిబ్బెన కట్ చేసి శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీవాసులకు చికిత్స నిమిత్తం



అందుబాటులో ఉన్న హాస్పటల్ ను సద్వినియోగం చేసుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్, హాస్పిటల్ యజమానులు, వైద్య నిపుణులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పరామర్శ

**ఎల్ బి నగర్, నవంబర్ 15(వార్త వేదిక సూర్య):**
ఇటీవల ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చికిత్స పొందిన తరువాత ఇంటికి చేరుకున్న బీఆర్ఎస్ పార్టీ నాయకుడు రాకేష్‌ని వారి నివాసంలో ప్రత్యక్షంగా కలిసి



పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో నాయకులు కుశాల్, మధుసాగర్, ఆనంద్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ లబ్ధిదారులు గిరి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి

**మహేశ్వరం, నవంబర్ 15 (వార్త వేదిక సూర్య):**
మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని కుర్మలగూడలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా లబ్ధి పొంది నూతనంగా నిర్మించిన కుర్మల్‌గూడకి చెందిన లబ్ధిదారుడు గిరి, గృహ ప్రవేశ కార్యక్రమంలో



పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి వర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పేద వారి కలలను సాకారం చేసే దిశగా ఇందిరమ్మ రాజ్యంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు, చేయడం జరుగుతుందని అన్నారు. పేదల ప్రభుత్వంలో పేదలకు మంచి జరుగుతుందని పది సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న గత ప్రభుత్వం ఎన్నడు పేదలను పట్టించుకోలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, బొల్లపల్లి కుమార్, గిరి ముదిరాజ్, ఆనంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







### ఐసిడీఎస్ ఆధ్వర్యంలో విద్యార్థుల ప్రతిజ్ఞ

# బాల్యవివాహాలకు సమాజం అడ్డుకట్ట వేయాలి

**- ఐసిడీఎస్ సూపర్వైజర్**

**మైలర్‌దేవ్‌పల్లి, నవంబర్ 15 (వార్త వేదిక సూర్య):**
రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్‌పల్లి డివిజన్ గణేష్ నగర్ ఉన్నత పాఠశాలలో శనివారం ఐసిడీఎస్ సూపర్వైజర్ పద్మజ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల చేత బాల్యవివాహాన్ని నిర్మూలించేందుకు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఐసిడీఎస్ సూపర్వైజర్ పద్మజ మాట్లాడుతూ..

"బాల్యవివాహం సమాజ అభివృద్ధికి అడ్డంకి. చిన్నారుల భవిష్యత్తు చీకటిలో నెట్టే ఈ తప్పు సంప్రదాయం పూర్తిగా నిర్మూలించాలి. చదువు, ఆరోగ్యం, రక్షణ – ప్రతి చిన్నారి హక్కు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం కలసికట్టుగా ముందుకు రావాలి" అని పద్మజ చెప్పారు. అలాగే ఆమె విద్యార్థులను బాల్య వివాహాలపై అవగాహన సమాజంలో కూడా పంచాలని, ఎక్కడైనా బాల్యవివాహం జరుగుతుందని తెలిసినా అద్దెపెట్టకుండా వెంటనే 1098 లేదా సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...

ప్రధాన ఉపాధ్యాయురాలు మాధవి మాట్లాడుతూ, "పాఠశాలల్లో బాల్యం, భవిష్యత్తు నిర్మాణానికి పునాది. బాల్యవివాహం పిల్లల విద్యను అడ్డుకుంటుంది. ప్రతి విద్యార్థి తన కుటుంబంలో, కాలనీలో అవగాహన పెంచే మార్గదర్శులుగా ఉండాలి" అని అన్నారు. మండల విద్యా అధికారి శంకర్ రాథోడ్ మాట్లాడుతూ, "ప్రభుత్వం స్పష్టంగా బాల్యవివాహాల నిర్మూలనకు కట్టుబడి ఉంది. ఎక్కడైనా చిన్నారుల వివాహాలు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలి. చిన్నారి చదివితేనే కుటుంబం, సమాజం ఎదుగుతుంది" అని పేర్కొన్నారు. ఏఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, "బాల్యవివాహం చట్టపరంగా నేరం. ఇలాంటి ఘటనలను అడ్డుకోవడంలో పోలీసు శాఖ ఎప్పుడూ ముందుంటుంది. విద్యార్థులే సమాజానికి కళ్ళు, చెవులు. ఎలాంటి సందేహమైనా వెంటనే 100 లేదా స్థానిక పోలీసులకు తెలియజేయాలి" అని అన్నారు.

మహమ్మద్ గౌస్ మరియు వేంకటేష్ యాదవ్ మాట్లాడుతూ, "చిన్నారుల భవిష్యత్తును కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత. బాల్యవివాహం ఒక సంప్రదాయం కాదు.. ఒక సామాజిక సమస్య" అని చెప్పారు.

ఆరోగ్య సిబ్బంది శ్రీదేవి మాట్లాడుతూ, "బాల్యవివాహం అమ్మాయిల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతుంది. చిన్న వయస్సులో గర్భధారణ వల్ల తల్లి–బిడ్డ ఆరోగ్యం దెబ్బతింటుంది. ఆరోగ్య పరంగా ఇది అత్యంత ప్రమాదకరమైన చర్య" అని హెచ్చరించారు.

ఎన్‌జీఓ ప్రతినిధి మాధవి రెడ్డి మాట్లాడుతూ, "సమాజం మార్చాలంటే అవగాహనే ఆయుధం. ప్రతి విద్యార్థి 'బాల్యవివాహం ఆపుదాం – భవిష్యత్తు కాపాడుదాం' అనే సందేశాన్ని ముందుకు తీసుకెళ్లాలి" అని పిలుపునిచ్చారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎండి తండా గ్రామపంచాయతీ నూతన భవనానికి శంకుస్థాపన కేఎల్ఆర్



**మహేశ్వరం మండల్ మాజీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు అంగోత్ గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో భూమి పూజ**

**మహేశ్వరం, నవంబర్ 15 (వార్త వేదిక సూర్య):**
మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని ఎండి తండా గ్రామపంచాయతీ నూతన భవనానికి శంకుస్థాపన చేసిన కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, తో పాటు ఈ యొక్క కార్యక్రమంలో మండల మాజీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు అంగోత్ గోపాల్ నాయ,క్ అధ్యక్షతన ఈ యొక్క కార్యక్రమం నిర్వహించరు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏనుగు జంగారెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు దసరా నాయక్, గ్రంథాలయ డైరెక్టర్ సేవియా నాయక్, బూత్ అధ్యక్షుడు హరి సింగ్, ఇందిరమ్మ కమిటీ మెంబర్ నాగేందర్ రవి, వర్తుల రఘుపతి, మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షుడు బంగారిగళ్ళ లాజర్, శివగంగా చైర్మన్ అల్లే కుమార్, మాజీ ఎంపీపీ సునీత అంధ్యానాయక్ ఏఎంసి డైరెక్టర్ అల్లే బిక్షపతి, మండల్ యూత్ అధ్యక్షుడు రాజు,మాజీ సర్పంచ్ రాజు నాయక్, అంగోత్ వినోద్ నాయక్,నేనావత్ గోవింద్ నాయక్, సురేందర్, హనుమంతు, ప్రభువు, రామవత్ మోహన్, రామవాత్ గోపాల్, భాగ్య,చేన్య, మధు, దేవేందర్, జగన్,రామావత్ రవి, అంగోత్ హరిసింగ్, అంగోత్ గోపాల్, మేఘ వత్తు హరి, గణేష్,తేజ, అంజి, గోపి, శీను, బన్సీ భాస్కర్, రమేష్, రామ్లా, శివ, ఆర్,శీను, కె, రాములు, కే,మైసయ్య,పి,చందు, ఏ, రాకేష్, జి,రాకేష్, ఏ, అరుణ్,తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థినుల కోసం ఆధునిక పింక్ టాయిలెట్స్, వాటర్ ట్యాంక్ ప్రారంభం

**నార్సింగ్ గురుకులంలో రూ.20 లక్షల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన**

**మైలర్‌దేవ్‌పల్లి, నవంబర్ 15 (వార్త వేదిక సూర్య):**
నార్సింగ్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో రూ.20 లక్షల వ్యయంతో చేపట్టిన రెండు కీలక అభివృద్ధి కార్యక్రమాలను రాజేంద్రనగర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గురువారం ప్రారంభించారు. మునిసిపల్ నిధుల ద్వారా రూ.10 లక్షల వ్యయంతో విద్యార్థినుల కోసం ఆధునిక పింక్ టాయిలెట్స్ నిర్మించగా, సీఎస్ఆర్ నిధుల కింద వసిరం వినీల వెంచర్స్ సౌజన్యంతో మరో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన వాటర్ ట్యాంక్ ను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, "విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు అందించడం పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ కొత్త సౌకర్యాలు విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, సౌకర్యాలను గణనీయంగా మెరుగుపరుస్తాయి" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బంది, మున్సిపల్ కమిషనర్, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థినులు పాల్గొన్నారు.






## పాలకులు మారిన ప్రజల బతుకులు మారలే

**ప్రజల కష్టమంతా విద్య, వైద్యానికి సరిపోవడం లేదు**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా**

**యాదాద్రి భువనగిరి, నవంబర్ 15 (వార్తా వేదిక సూర్య):**
దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్నా, పాలకులు మారిన ప్రజల యొక్క ఆర్థిక, సామాజిక పరిస్థితుల్లో మార్పు మాత్రం రాలేదని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ అన్నారు. ప్రజలు ఆరు కాలం కష్టపడితే వచ్చిన డబ్బులు మొత్తము విద్యా, వైద్యానికి సరిపోవడంలేదని ఆవేదన వెలిబుచ్చారు.శనివారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ ఒక్కొక్క ఇంట్లో ఇద్దరు ముగ్గురు కాపురాలు చేస్తున్న పరిస్థితి ఉన్నదని గత 20 సంవత్సరాలుగా ప్రభుత్వాలు ఒక్కరి కూడా ఇంటి స్థలం ఇచ్చిన దాఖలాలు లేవని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటి స్థలం ఉంటే ఇందిరమ్మ ఇల్లు అంటున్నారు తప్ప




ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలం ఇచ్చి అందరికీ ఇండ్లు ఇచ్చే పరిస్థితి లేదని అన్నారు. ఇంకా అనాజిపురం గ్రామంలో చాలా వార్డులలో మురికి కాలువల సమస్య ప్రధానంగా ఉన్నదని వాటికి తక్షణం నిధులు కేటాయించి నిర్మాణం చేయాలని అన్నారు. ఇండ్లపై నుండి విద్యుత్తు లైన్లు పోవడం వల్ల ప్రమాదాలకు ప్రజలు గురవుతున్నారని అన్ని వార్డులను సర్వే చేసి ఇండ్ల పైనుండి వెళ్లిన విద్యుత్తు లైన్లను తొలగించాలని అధికారులను కోరారు చేశారు. ప్రభుత్వము ప్రధానంగా ప్రజలకు అత్యంత కీలకంగా



ఉపయోగపడేది విద్య, వైద్యమని చాలా మంది పేదలు తమ పిల్లలను ప్రైవేటు రంగంలో డబ్బులు పెట్టి చదివించలేక, ప్రైవేటు వైద్యము చేయించుకోలేక అప్పుల పాలవుతున్నారని చివరికి ప్రాణాలు కూడా పోగొట్టుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వము విద్య, వైద్యము ప్రభుత్వ రంగంలో అందించాలని, ప్రజల యొక్క సామాజిక, ఆర్థిక స్థితిగతులలో మార్పు రావడానికి తగిన చర్యలు చేపట్టాలని నర్సింహ కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు ఎదునూరి మల్లేష్ , మండల కమిటీ సభ్యులు కొండపురం యాదగిరి , శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేశ్ , సభ్యులు బొల్లెపల్లి స్వామి , గంగాధరి రాజు , గంగాదారి భాను ప్రకాష్ , వెంకట్ స్వామి, మహేందర్, యండి అజ్జు తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగూడురు గురుకుల పాఠశాలలో లీగల్ ఎయిడ్ క్లినిక్

**- లీగల్ సెల్ సభ్యులు కోక సబిత**

**అడ్డగూడురు, నవంబర్ 15(వార్త వేదిక సూర్య):**
అడ్డగూడూర్ మండల పరిధిలోని మంగమ్మగూడెంలో గల బాలికల గురుకుల పాఠశాల నందు గురువారం మండల న్యాయ సేవా అధికార





సంస్థ రామన్నపేట అదేశాలనుసారం లీగల్ సర్వీసెస్ టీమ్ సభ్యులు కోక సబిత లీగల్ ఎయిడ్ క్లినిక్ ఏర్పాటు చేశారు. అక్కడ విద్యార్థులకి, కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలు, మౌలిక సదుపాయాల పరిశీలించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

వారికి మధ్యాహ్న భోజన సదు పాయంను వంటలను పరిశీలించారు. వసతి గృహం నందు విద్యార్దులు ఉపయోగించే వాష్ రూమ్, మరుగుదొడ్లు, వంటగదులు అన్ని పరిశీలించి, అనంతరం విద్యార్థులతో కలసి భోజనం చేసి నాణ్యత పరిశీలించారు. విద్యార్థులు అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలని, లీగల్ సర్వీసెస్ ఉపయోగాలు, వినియోగం తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంఛార్జి ప్రసన్న లక్ష్మి, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







# సారూ..మాకు ఇందిరమ్మ ఇల్లు రాలే..

## -జిల్లా కలెక్టర్‌ని నేరుగా అడిగిన విద్యార్థి కీర్తి కుమార్

- ముత్తిరెడ్డిగూడెం జిల్లా పరిషత్ పాఠశాలలో కలక్టర్ ఆకస్మిక తనిఖీ
- విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందివ్వాలి : జిల్లా కలెక్టర్ హనుమంతరావు
- పాఠశాల పరిసరాలు వంటగది పరిశీలన
- వసతుల కొరతపై సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్
- ఇందిరమ్మ ఇల్లు రాలేదంటూ కలెక్టర్ అడిగిన విద్యార్థి కీర్తి కుమార్
- విద్యార్థి ధైర్యానికి అభినందించిన కలెక్టర్

యాదాద్రి భువనగిరి జిల్లా / మోటకొండూరు/వార్త వేదిక సూర్య (జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గుర్రాల నాగరాజు):

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందిస్తూ, బోజనాలలో శుభ్రత నాణ్యత ప్రమాణాలు పాటించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు . యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన ఆకస్మిక తనికి



నిర్వహించారు. పాఠశాల పరిసరాలను వంటగదిని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మాట్లాడారు కాసేపు విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఇచ్చే ఆహారంలో సరిపడా పప్పు లేదని, కూరగాయలు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. పద్ధతి మార్చుకోకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని సూచించారు.పదోతరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని. విద్యార్థులు రోజు స్కూల్ వచ్చేలా చూడాలని, స్కూల్ కి రాని విద్యార్థుల ఇండ్లకు ఫోన్ చేసి పిలిపించాలని సూచించారు. పదవ తరగతి చెప్పే టీచర్స్‌కి వార్షిక పరీక్షల వరకు అత్యవసరమైతే తప్ప సెలవులు ఇవ్వొద్దని హెడ్మాస్టర్‌కి ఆదేశించారు. విద్యార్థులు చదువులోనూ క్రీడల్లోనూ రాణించి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తేవాలని అన్నారు. వాలీబాల్లో జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచిన పాఠశాల విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు.

### ఇందిరమ్మ ఇల్లు రాలేదని కలెక్టర్‌నీ అడిగిన విద్యార్థి

ముత్తిరెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కలెక్టర్ ఆకస్మిక తనికి చేయగా పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న ముత్తిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన విద్యార్థి కీర్తి కుమార్ మాకు ఇందిరమ్మ ఇల్లు రాలేదని కలెక్టర్ నీ అడిగారు. వెంటనే స్పందించిన కలెక్టర్ ఎంపీడీవోతో మాట్లాడి విచారించగా వారికి ఇల్లు కట్టుకోవడానికి స్థలం లేదని వారి జాబితా 2వ లీస్ట్ లో ఉన్నందున ఇందిరమ్మ ఇల్లు రాలేదని ఎంపిడిఓ ద్వారా కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. ఇల్లు రాలేదని ధైర్యంగా కలెక్టర్‌ని అడిగిన విద్యార్థి కీర్తి కుమార్ నీ కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ గఫర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం,అధికారులు తదితరులు ఉన్నారు .

### విద్యార్థి ధైర్యాన్ని ప్రశంసించిన పలువురు గ్రామస్తులు

కలక్టర్ నీ నేరుగా మాకు ఇందిరమ్మ ఇళ్లు రాలేదంటూ చిన్న పిల్లవాడు అడగడం పలువురిని ఆశ్చర్యానికి గురి చేసింది. విద్యార్థి ధైర్యాన్ని చూసి పలువురు గ్రామస్తులు ప్రశంసించారు .

### రెండవ విడత ఎప్పుడో ....?

కాంగ్రెస్ ప్రభుత్వంలో మొదటి విడతలో ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లు పనులు వేగంగా సాగుతున్న నేపథ్యంలో ఇంకా అర్హులైన వారి జాబితా గ్రామాల్లో మిగిలిపోయి ఉండడంతో వారికి కూడా 2వవ విడత ఇండ్లు మంజూరైతే ఇల్లు కట్టుకుందాం అని వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారు.అలాంటి లబ్దిదారులు ప్రతి గ్రామంలో ఇంకా ఉన్నారు వారికి కూడా త్వరగా ఇల్లు మంజూరు చేస్తే వారి సొంత ఇంటి కల నెరవేరుతుంది అని పలువురు ప్రభుత్వాన్ని కోరుతూ అభిప్రాయ పడుతున్నారు.

### విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నాం - హెచ్ ఎమ్ గఫర్

ముత్తిరెడ్డిగూడెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులందరిపై ప్రత్యేక బాధ్యత శ్రద్ధ చూపుతూ మంచి విద్యాబోధన అందిస్తున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ గఫర్ మీడియాకు



తెలిపారు . శనివారం కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసిన నేపథ్యంలో భోజనం వసత, విద్యార్థుల గైర్హాజరు విషయంలో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేయగా ప్రధానోపాధ్యాయులు గఫార్ మాట్లాడుతూ మళ్లీ అలాంటి సమస్య రాకుండా చూసుకుంటామని అన్నారు. అలాగే శనివారం రోజు ఆరు మంది విద్యార్థులు మాత్రమే పాఠశాలకు హాజరు కాలేదని వారందరి తల్లిదండ్రులకు కాల్ చేసి ఎందుకు రాలేదని సమాచారం కూడా తీసుకున్నామని అన్నారు. అందులో నలుగురు విద్యార్థులు ముందస్తు సెలవు పెట్టారని, ఇద్దరు విద్యార్థులు మాత్రమే సెలవు పెట్టకుండా గైర్హాజరయ్యారని తెలిపారు. వారు కూడా ఇటీవలి బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీల వల్ల అలసిపోయి తదితర కారణాలతో సెలవు పెట్టి ఉంటారని అన్నారు. ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ విద్యాబోధన అందిస్తున్నామని మీడియాకు తెలిపారు.






## ఐ క్యు మైండ్స్ సంస్థలో కోర్సుల్లో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు

కోరుట్ల, నవంబర్ 15 (వార్తా వేదిక సూర్య):
కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ విద్య అనేది ప్రతి ఒక్కరి జీవితాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లే శక్తి అని పేర్కొన్నారు..విద్యార్థులు తమ ప్రతిభను మరింత మలచుకుని పెద్ద లక్ష్యాలను చేరుకోవాలని, కుటుంబం – సమాజం అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. కష్టపడి పనిచేయడమే విజయానికి మూలమంత్రమని యువతకు సందేశం ఇచ్చారు.భవిష్యత్తు కోసం నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటున్న ఐ క్యు మైండ్స్ విద్యార్థులందరికీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు..

## ఫ్యాక్స్ చైర్మన్‌ను పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల, నవంబర్ 15 (వార్తా వేదిక సూర్య):
ధర్మపురి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు సాయిని సత్యనారాయణ మాతృమూర్తి సాయిని కళావతి ఇటీవల మృతి చెందగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు



శనివారం గ్రామంలో సత్యనారాయణ ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు వావిలాల ప్రకాష్ లింగాల హరీష్ పోడేటి దేవయ్య మాన ము బుజంగా రావు కడారి సంపత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూత

మోత్కూరు, నవంబర్ 15 (వార్తా వేదిక సూర్య):
మండలంలోని పొడిచేడు గ్రామానికి చెందిన జిట్ట ముత్తమ్మ ఇటీవల ఆకాల మృతి చెందారు నిరుపేద కుటుంబానికి చెందిన ముత్తమ్మ కుటుంబానికి. శనివారం నాడు అదే గ్రామానికి చెందిన సామాజిక సేవ నిర్వాహకులు పేలపూడి సత్యనారాయణ చౌదరి,పేలపూడి వెంకటేశ్వర్లు, పేలపూడి మధు. కలిసి ముత్తమ్మ కుటుంబాన్ని



పరామర్శించి ఆకుటుంబానికి 10 ,వేలు రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.. అదేవిధంగా స్థానికులు కప్పే మల్లేష్, దెందే యాదగిరి, పర్వతం షణ్ముఖ చారి లు ఒక్కొక్కరు 25 కిలోల బియ్యం చొప్పున 75 కిలోల బియ్యాన్ని ఆర్థిక సహాయం గా అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ జిట్ట లక్ష్మయ్య, గ్రామస్తులు మల్లం రమేష్, దెందే మల్లేష్, జిట్ట బుచ్చయ్య, జిట్ట గౌరయ్య,జిట్ట నర్సయ్య, జిట్ట గణేష్, తొంట దిలీప్, జిట్ట స్వామి, తొంట స్వామి, సలిగంజి సుధాకర్,జిట్ట వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్తిస్థాయి ఫీజు బకాయిలు విడుదల చేయాలి

- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు చేయాలి
- ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలో పటిష్టంగా ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి .
- సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు పెరిగిన కాస్మోటిక్ చార్జీలు వెంటనే చెల్లించాలి
- యాదాద్రి భువనగిరి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బరిగల వెంకటేష్

నవంబర్ 15 (వార్తా వేదిక సూర్య):
ఏఐఎస్ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా ఆఫీస్ బేరర్ సమావేశం జిల్లా అధ్యక్షులు వస్తుపూల అభిలాష్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బరిగల వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలో ఫీజులు నియంత్రణ చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని, ఫైర్, ల్యాబ్, క్వాలిఫైడ్ లెక్చరర్స్, కనీస మౌలిక సదుపాయాలు లేని కళాశాలపై చర్యలు తీసుకోవాలని... ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇన్ఫ్రాస్ట్రక్చర్, మౌలిక సదుపాయాలు కల్పించాలని.. వారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిలు, బెస్ట్ అవలేబుల్, బకాయిలు, స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ పూర్తిస్థాయిలో విడుదల చేయాలని ఆ ప్రభావం యాజమాన్యాల కంటే విద్యార్థులపై ఎక్కువ పడుతుందని ప్రభుత్వం ఆలోచించి విద్యార్థులకు న్యాయం చేయాలని సంక్షేమ హాస్టల్లో చదివే విద్యార్థులకు పెరిగిన కాస్మత్ చార్జీలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. చలికాలంలో విద్యార్థులకు దుప్పట్లు స్వెటర్లు అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ



కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ మారపాక లోకేష్ ,జానీ,చందు, సాయికుమార్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి...

### నవంబర్ 17న జరగబోయే చలో ఢిల్లీకి సిద్ధంకండి

### ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, జిల్లా నాయకుల పిలుపు

కోరుట్ల,నవంబర్ 15 (వార్తా వేదిక సూర్య): నవంబర్ 17,న జరగబోయే "చలో ఢిల్లీ" కార్యక్రమానికి కి జిల్లాలోని అన్ని మండల కేంద్రాల నుండి ఆయా గ్రామాల నుండి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, నియోజకవర్గ, మండల ఇన్చార్జులు అనుబంధాల సంఘాల నాయకులు "చలో ఢిల్లీ" కార్యక్రమానికి సిద్ధం కావాలని జగిత్యాల జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్, దుమాల గంగారం, కోరారు. "పద్మ శ్రీ" మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సుప్రీంకోర్టు జస్టిస్ సి.జె.ఐ. గవాయ్ మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ నిందితుని వెంటనే అరెస్టు చేసి రిమాండ్ చేయాలని శ్రీనివాస్, గంగారం డిమాండ్ చేశారు.

అలాగే రాజ్యాంగాన్ని ధిక్కరించి చట్టాలను లెక్కచేయకుండా మన పట్ల ఎవరు మనల్ని అవ మానించిన మన మీద దాడి చేసిన వారిని చట్టం ముందు దోషిగా దోషులుగా నిలబెట్టే విషయంలో వెనుకంజ వేసే ప్రసక్తి లేదని వీరు స్పష్టం చేశారు.

ఈ నెల 17,న"చలో ఢిల్లీ" కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, అనుబంధ సంఘాల నాయకులు, ఇన్చార్జులు, ప్రజా ప్రతినిధులు, మేధావులు, దళిత సంఘాల నాయకులు, "చలో ఢిల్లీ "కి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ, దూమల గంగారం, సురుగు శ్రీనివాస్,పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టు పెల్లి లక్ష్మణ్, జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి



కిషన్, నక్క సతీష్ సంఘపు ముత్తు పొడిటి సునీల్, బెజ్జంకి రమేష్, దూమల గంగారాం, బొల్లె అనిల్ తదితరులు పాల్గొన్నారు..

## మద్యం దుకాణాలను ఊరికి దూరంగా ఏర్పాటు చేయాలి

మోత్కూరు,నవంబర్ 15 (వార్తా వేదిక సూర్య):
మున్సిపల్ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న 4 మద్యం దుకాణాలను జన నివాసాల మధ్య లేకుండా ఊరికి దూరంగా ఏర్పాటు చేయుటకు సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని బీసీ జేఏసీ మండల నాయకులు ఎడ్ల నరేష్ కోరారు. శనివారం నాడు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వైన్ షాపులు జననివాసాల మధ్య ఉండటం వల్ల తరచుగా ప్రమాదాలను చోటు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఆర్.ఎస్ వైన్ షాపులో షార్ట్ సర్క్యూట్ ఏర్పడిందని ఈ ప్రమాదాన్ని స్థానికులు గమనించడం ద్వారా అగ్ని మాపకంచే మంటలు అదుపులోకి వచ్చాయని తెలిపారు.

వైన్ షాపులు జననివాసల మధ్య ఉండటం వల్ల విద్యార్థులు, మహిళలు త్రీవ ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ వైన్స్ షాపుల విషయాన్ని శనివారం నాడు మోత్కూరుకు వచ్చిన జిల్లా కలెక్టర్, హనుమంతరావు స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ తెలియ జేసినట్లు తెలిపారు.

ఇప్పటికైనా అధికారుల మెంటైన స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో బీసీ జేఏసీ మండల నాయకులు కలిమెల నర్సయ్య, శివార్ల శ్రీనివాస్ యాదవ్, పల్లపు సమ్మయ్య, నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

## బాలోత్సవ్ పోటీలో పాల్గొన్న విజయరత్న స్కూల్ విద్యార్థినిలు



అన్నోజిగూడా, నవంబర్ 15 (వార్తా వేదిక సూర్య):
అన్నోజిగూడలోని అనురాగ యూనివర్సిటీలో బాలోత్సవ్ పోటీలను అనురాగం యూనివర్సిటీ వారు నిర్వహించారు. ఈ పోటీలలో వివిధ స్కూళ్లోని విద్యార్థినిలు, విద్యార్థులు పాల్గొనడం జరిగిందని విజయ రత్న స్కూల్ టీచర్స్ విలేకరులకు తెలియజేశారు ఈ పోటీలలో పాల్గొని మా విద్యార్థినిలు విజయం సాధించరని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థులు మరియు టీచర్స్ తదితురులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు రేపు ఎమ్మెల్యే శంకుస్థాపన

మోత్కూరు, నవంబర్ 15 (వార్తా వేదిక సూర్య):
మోత్కూరు మున్సిపల్ పరిధిలోని ఉన్న 12 వార్డులలో సిసి సీసీ రోడ్లు నిర్మాణాలతోపాటు జామచెట్ల బావి నుండి కొండాపురం గ్రామాల మధ్య బిటి రోడ్డు నిర్మాణ పనులకు టియుఎఫ్ఐడిసి నుంచి 5 కోట్ల రూపాయలు మంజూరైయ్యాయి. ఈ నిర్మాణ పనులకు స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ ఈనెల 17న ఉదయం 11బీ30 గంటలకు శంకుస్థాపనలను చేయనున్నట్లు మున్సిపల్ కమీషనర్ కే సతీష్ కుమార్ , మున్సిపల్ మాజీ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మీనరసింహారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్ శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.








## ఏవీఎస్ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ, నవంబర్ 15 (వార్త వేదిక సూర్య):** శనివారం రోజు ఉదయం హైదరాబాద్, రాగన్నగూడలో ఏవీఎస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.. ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యం మరియు డాక్టర్లతో మాట్లాడుతూ వైద్యం కోసం వచ్చే వారికి తక్కువ ఖర్చులతో మెరుగైన వైద్యం అందించి వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ యాజమాన్యం మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాషన్ లుక్స్ హెయిర్ సెలూన్ షాప్‌ను ప్రారంభించిన మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, నవంబర్ 15 (వార్త వేదిక సూర్య):**
హైదరాబాద్ బిన్ రెడ్డి నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్యాషన్ లుక్స్ హెయిర్ సెలూన్ షాప్‌ను నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఫ్యాషన్





లుక్స్ హెయిర్ సెలూన్ షాప్ యజమానికి శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వయం శక్తితో ఎదగాలని అన్నారు అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్‌ని ఫ్యాషన్ లుక్స్ హెయిర్ సెలూన్ షాప్ యజమాన్యం సన్మానించారు.ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏవీఎస్ హాస్పిటల్ ప్రారంభోత్సవం

**పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్**

**దేవరకొండ, నవంబర్ 15 (వార్త వేదిక సూర్య):** వైద్య సేవల కోసం ఆస్పత్రికి వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్ అన్నారు శనివారం హైదరాబాద్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఏవీఎస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఆయన ప్రారంభించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు అందుబాటులో అదునాతున పద్ధతిలో హాస్పిటల్ ఏర్పాటు చేయడం అభినందనీయం అని బీల్యా నాయక్ తెలిపారు.అనంతరం భీల్యా నాయక్ ని హాస్పిటల్ యాజమాన్యం సన్మానించారు.ఈ కార్యక్రమంలో దేప తిరుమల్ రెడ్డి,రవిందర్ రెడ్డి,కిరణ్ నాయక్ , వైద్యుల బృందం,తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి

**దేవరకొండ, నవంబర్ 15 (వార్త వేదిక సూర్య):** హైదరాబాదులో గల శివరాంపల్లి ఆరంఘట్ ఎయిర్పోర్ట్ రోడ్డులో గల మెట్రో క్లాసిక్ గార్డెన్‌లో దేవరకొండ మండలానికి చెందిన సివిల్ కాంట్రాక్టర్ మొహమ్మద్ ఖాదర్ పాషా కమార్తె, & మొహమ్మద్ ఖాజా నజరత్ అలీ, లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ సభ్యులు & పిఎసిఎస్ చైర్మెన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి వారితో మాజీ సర్పంచ్ పున్న



వెంకటేష్ మాజీ మార్కెట్ చైర్మన్ ముక్కముల వెంకటయ్య పిఎసిఎస్ చైర్మెన్ శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీ వాంకడవాత్ బిక్కు నాయక్, మోర అశోక్ , మాజీ ఎంపీటీసీ పున్నబోయిన సైదులు మొహమ్మద్ ఇమ్రాన్, యువజన కాంగ్రెస్ నాయకుడు సయ్యద్ మొయిన్ పాషా, మొహమ్మద్ ఫర్హాన్, తదితరులు పాల్గొన్నారు.





# పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (పాత చెరువు)ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**దేవరకొండ నవంబర్ 15 (వార్తా వేదిక సూర్య):**
గత నెల కురిసిన భారీ వర్షాల కారణంగా పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (చెరువు) కింద దెబ్బతిన్న పనులన్నింటిని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. శనివారం ఆమె ఇంజనీరింగ్, రెవిన్యూ అధికారులతో కలిసి కొండమల్లేపల్లి మండలం, పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (పాత చెరువు) ను పరిశీలించారు. ఒకటవ వీయర్ నుండి 5 వ వీయర్ వరకు కాలినడకన పర్యటిస్తూ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కింద వర్షాలకు తెగిపోయిన కాలువలు ,దెబ్బ తిన్న ,రహదారి,బాట, కట్ట పరిస్థితిని పరిశీలించారు.భారీ వర్షాల కారణంగా రిజర్వాయర్ పూర్తిస్థాయిలో నిండి పేర్వాల రిజర్వాయర్ నిండి పొంగి ప్రవహించి ప్రమాద స్థాయికి చేరుకోగా దానికి అనుకొని ఉన్న రెండు తాండాలు హీర్యా తండా, సింగ్యా తండా ప్రజలను ముందు జాగ్రత్తగా ఖాళీ చేయించిన విషయం తెలిసిందే. పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కింద దెబ్బ తిన్న పనుల పునరుద్ధరణకు జిల్లా యంత్రాంగం ఎఫ్ డి ఆర్ కింద ప్రతిపాదనలు పంపించడం జరిగింది.అయితే భారీ వర్షానికి తెగిపోయిన, దెబ్బ తిన్న కాలువలు,కట్టతో పాటు, కట్టమీద నుండి హీర్యా తండా, సింగ్యా తండా,అలాగే మరో రెండు తాండాలైన గుడి తండా, కారోబార్ తాండలు, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ స్థిరీకరణ,సామర్థ్యం, ఎత్తు పెంచితే మునకకు గురయ్యే విస్తీర్ణం, గ్రామాలు, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా పెండ్లిపాకల రిజర్వాయర్ కింద దెబ్బతిన్న కాలువలు, కట్ట,రహదారి పనులన్నింటిని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే పెండ్లి పాకాల బ్యాలెన్సింగ్



రిజర్వాయర్ సమగ్ర వివరాలను అడిగి తెలుసుకున్నారు.కాగా ప్రస్తుత పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్(పాత) నీటి నిలువ సామర్థ్యం 251.5 ఎఫ్ఆర్ఎల్ ఉండగా,హీర్య తండా, గుడి తండా, పత్యా తండాలు పూర్తి రిజర్వాయర్ సామర్థ్యానికి బయట ఉన్నప్పటికీ ప్రస్తుత కట్ట సామర్థ్యాన్ని పెంచి నీటి నిలువ సామర్థ్యం పెంచితే ఇవన్నీ మునకకు గురయ్యే అవకాశం ఉందని ఇంజనీరింగ్ అధికారులు కలెక్టర్ కు వివరించారు. ప్రస్తుతం పెండ్లిపాకల రిజర్వాయర్( చెరువు)సామర్థ్యం 0.54 టీఎంసీల మేర ఉండగా, దీనిని 2.2 టీఎంసీలకు పెంచినట్లయితే ఈ నాలుగు తండాలు మునకకు గురయ్యే అవకాశం ఉందని ఇంజనీరింగ్ అధికారులు

జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఎత్తు పెంచి నీటి నిలువ సామర్థ్యం పెంచేందుకుగాను, 1204 కోట్ల రూపాయలకు పరిపాలన అనుమతులు మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా 2771 ఎకరాలు భూసేకరణ అవసరం కాగా, ఇప్పటివరకు 1917 ఎకరాలు పూర్తి చేయడం జరిగింది. 854 ఎకరాలకు అవార్డు పాస్ అయినప్పటికీ చెల్లింపులు చేయవలసి ఉంది.ఈ రిజర్వాయర్ పూర్తయితే గ్రావిటీ ద్వారా నల్గొండ జిల్లాలోని ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు అవకాశం కలుగుతుంది. రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ ,దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి, ఇరిగేషన్ ఎస్ ఈ భద్రు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నెహ్రూ, నాయక్ ,డి ఈ రాములు, ఏఈఈ భాస్కర్ రావు, శ్రవణ్, సతీష్, తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి షాక్.. “బిఆర్ఎస్ పార్టీలో చేరికలు”

- **ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం**
- **కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో సబ్బండవర్గాలు ఆందోళన బాట పట్టాయి**
- **స్వరాష్ట్రం ఏర్పడిన అనంతరం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో పదేండ్ల పాటు అభివృద్ధి మార్గంలో పరుగులు తీసిన తెలంగాణ..**
- **నేడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వల్ల సంక్షోభంలో కూరుకుపోయింది.**
- **ప్రజాపాలన అంటూ ఎన్నికల్లో ఊదరగొట్టిన హస్తం పార్టీ నేతలు తెలంగాణలో సమస్యలను చెప్పుకునేందుకు కూడా అవకాశం లేకుండా చేశారు.**
- **ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఎప్పుడో అటకెక్కించిన ప్రభుత్వ పెద్దలు బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన సంక్షేమ పథకాలకూ తిలోదకాలిచ్చారు.**
- **నమ్మించి నట్టేట ముంచిన సర్కారుపై ప్రజల్లో అడుగడుగునా ఆగ్రహావేశాలు పెల్లుబికాయి.**
- **పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా**
- **స్థానిక ఎన్నికలలో సత్తాచాటాలి**
- **నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

**దేవరకొండ, నవంబర్ 15 (వార్త వేదిక సూర్య):**
ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శనివారం దేవరకొండ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గుడిపల్లి మండలం చిలుకమర్రి గ్రామానికి చెందిన దూదిపాల రాజేందర్ రెడ్డి తోపాటు 30కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సమక్షంలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ 2సంవత్సరాల పాలనలో సబ్బండవర్గాలు ఆందోళన బాట పట్టాయి అని ఆయన అన్నారు.స్వరాష్ట్రం ఏర్పడిన అనంతరం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో పదేండ్ల పాటు అభివృద్ధి మార్గంలో పరుగులు తీసిన తెలంగాణ అని అన్నారు.నేడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వల్ల సంక్షోభంలో కూరుకుపోయింది అని తెలిపారు.నిరుద్యోగులు, రైతులు, విద్యార్థులు రోడ్డెక్కారంటే పరిస్థితి



తీవ్రతను అర్థం చేసుకోవచ్చు అని అన్నారు.ప్రజాపాలన అంటూ ఎన్నికల్లో ఊదరగొట్టిన హస్తం పార్టీ నేతలు తెలంగాణలో సమస్యలను చెప్పుకునేందుకు కూడా అవకాశం లేకుండా చేశారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఎప్పుడో అటకెక్కించిన ప్రభుత్వ పెద్దలు బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన సంక్షేమ పథకాలకూ తిలోదకాలిచ్చారు అని అన్నారు.నమ్మించి నట్టేట ముంచిన సర్కారుపై ప్రజల్లో అడుగడుగునా ఆగ్రహావేశాలు పెల్లుబికాయి అని తెలిపారు.పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా అని అన్నారు.స్థానిక ఎన్నికలలో సత్తాచాటాలి అని పిలుపునిచ్చారు.2 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు రోడ్ల మీదకు వచ్చి నిరసనలు తెలిపే పరిస్థితి వచ్చింది అని ఆయన అన్నారు బడికి పోయే పిల్లల నుండి పింఛన్లు అందుకునే అవ్వా తాతల దాకా రోడ్లు ఎక్కారంటే ఆ ఘనత రేవంత్ రెడ్డిదే అని తెలిపారు.కేసీఆర్ గారు బతుకమ్మ పండుగ వేల చీరెలు ఇచ్చిండు. కేసీఆర్ కిట్లు, న్యూట్రీషన్ కిట్లు ఇచ్చిండు, చెరువుల్లో చేపలు వేసిండు. గొర్రెలు ఇచ్చిండు

కేసీఆర్ ప్రభుత్వం పోయాక అన్నీ పోయాయి అని అన్నారు. నేడు 10వేలు, రేపయితే 15వేల రైతు భరోసా అన్నరు. బోనస్ 500 ఇస్తడు అన్నడు ఎగ్గొట్టిండు అని అన్నారు. వృద్ధులకు 4వేల పింఛన్ ఇస్తా అని మాట తప్పిండు ఇచ్చే రెండు వేల పింఛన్ కూడా రెండు నెలలు ఎగ్గొట్టిండు అని గుర్తు చేశారు.పింఛన్లు దగా రైతులకు బోనస్ దగా,రుణమాఫీ దగా,తులం బంగారం దగా,విద్యార్థులకు జాబ్స్ దగా,మహిళలకు 2500 దగా, అన్నీ దగా ఎనుముల రేవంత్ రెడ్డి కాదు, ఎగవేతల రెడ్డి చీఫ్ మినిస్టర్ కాదు, చీటింగ్ మ్యాన్

అన్ని పంటలకు బోనస్ అని మోసం చేసిండు అని ఆయన తెలిపారు.కాంగ్రెస్ వికృత వైఖరి పట్ల గ్రామ గ్రామాన చర్చలు పెట్టాలి. ప్రజలు, రైతులు, యువత అందరికీ అర్థమయ్యేలా వివరించాలి అని పిలుపు నిచ్చారు.రేవంత్ రెడ్డి చేసిన అప్పుతో ఢిల్లీకి మూటలు కట్టుడు తప్ప ఎం చేసాడు సమాధానం ఉందా అని ఆయన అన్నారు. పార్టీలో చేరిన వారిలో లోకసాని శ్రీనివాస్ రెడ్డి,జేటామోని రాములు, దూదిపాల మాధవ రెడ్డి, తేలుకుంట్ల వెంకట్ రెడ్డి, మారేపల్లి లింగయ్య, దూదిపాల దామోదర్ రెడ్డి, ఇరిగి మహేష్, లింగయ్య,చంద్రమౌళి, వెంకటేష్, తిరుమల్, నగేశ్, వాసుదేవ రెడ్డి , నర్సింహ, యాదగిరి,రమేష్, వెంకటయ్య, ఇరిగీ తిరుమల్ తదితరులు ఉన్నారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెల్లుగూరి వల్లపు రెడ్డి, మునగాల అంజి రెడ్డి,టీ అర్వపల్లి నర్సింహ, తోటకూరి పరమేష్,ఎర్ర యాదగిరి, గోలి గిరి, కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, కృష్ణా రెడ్డి, రామావత్ దామోదర్, కర్నాటి రవి,వంశీ, వెంకటయ్య, సత్తయ్య,తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# 20న చేనేత కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా జయప్రదం చేయండి

**నల్లగొండ, నవంబర్ 15 (వార్త వేదిక సూర్య):**
చేనేత కార్మికుల కు తక్షణమే రుణమాఫీ చేయాలని, ఎలాంటి షరతులు లేకుండా చేనేత భరోసా పథకం అమలు చేయాలని, కోరుతూ నవంబర్ 20 న హైదరాబాద్ రాష్ట్ర చేనేత కమిషనర్ కార్యాలయం ముందు జరుగు ధర్నా జయప్రదం చేయాలని, తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ పిలుపునిచ్చారు.

శనివారం నల్గొండ మండలం నర్సింగ్ బట్ల గ్రామపంచాయతీ పరిధిలోని చేనేత సహకార సంఘం అధ్యక్షుడు జేల్లా నర్సింహ, సభ్యులు కలిసి కరపత్రాలు పంపిణీ చేస్తూధర్నా జయప్రదానికై ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మురళీధర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చేనేత కార్మికులకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి సంవత్సరం గడిచిన నేటికీ అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికుల సహకార సంఘాల వద్ద పేరుకుపోయిన వస్త్ర నిలువలను ప్రభుత్వం



కొనుగోలు చేయాలని, సహకార సంఘాలకు తక్షణమే ఎన్నికలు నిర్వహించి టెస్కో కు పాలకవర్గం ఏర్పాటు చేయాలని, మరణించిన చేనేత కార్మికులకు నేతన్న భీమా నెలల కొద్ది సాత్సారం చేయకుండా తక్షణమే అందజేయాలని డిమాండ్ చేశారు.

చేనేత కార్మికులకు 5 లక్షల వరకు ఆరోగ్య బీమా సదుపాయం కల్పించాలని, అర్హులైన చేనేత కార్మికులకు వేస్తున్న జియో టాక్ నిరంతర ప్రక్రియ గా కొనసాగిస్తూ అందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, గతంలో రేషన్ షాపుల ద్వారా జనతా వస్త్రాలు అందించినట్టుగా చేనేత వస్త్రాలైన చీర, దోతి, లుంగీలు అందించాలని, చేనేత కార్మికులకు పెట్టుబడి సాయం కింద రాయితీతో జీరో వడ్డీతో కొత్త రుణాలు ఐదు లక్షల వరకు ఇవ్వాలని కోరుతూ హైదరాబాద్ నాంపల్లి చేనేత కమీషనర్ కార్యాలయం ముందు జరుగు ధర్నాలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నర్సింగ్ బట్ల చేనేత సహకార సంఘం అధ్యక్షుడు జేల్లా నరసింహ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు వరం కీర్తి సత్తయ్య, ఒలంకీర్తి కుమార్, చెరుపల్లి బిక్షమయ్య, నరసింహ, రాపోలు విజయ, కర్నాటి కర్నాటి తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణంకి 50,000 విరాళం అందజేసిన బి.ఆర్.ఎస్ నాయకులు వడ్త్యా రమేష్ నాయక్



**దేవరకొండ, నవంబర్ 15 (వార్త వేదిక సూర్య):**
దేవరకొండ మండలం లోని గిరిజానగర్ తండా గ్రామం లోని పర్శ తండాలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణానికి దేవరకొండ నియోజక వర్గ బి ఆర్ స్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకులూ వడ్త్యా రమేష్ నాయక్ 50,000/- విరాళం ఆలయకమిటీ సబ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ యస్ పార్టీ నాయకులూ నేనావత్ నాగార్జున నాయక్, మాజీ వార్డ్ మెంబర్ నేనావత్ రమేష్ నాయక్, నేనావత్ హరి నాయక్, నేనావత్ శ్రీను, నగేష్ నాయక్, రామల్. శ్రీకాంత్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY





## ఆంజనేయ స్వామి పూజలో పాల్గొన్న కేతావత్ భిల్యా నాయక్

దేవరకొండ, నవంబర్ 15 (వార్త వేదిక సూర్య): చింతపల్లి మండల పరిధిలోని ప్రశాంతపూరి తండకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేతావత్ శ్రీను నాయక్ కుర్మెడు గేటు పై గల నూతన గృహం లో ఆంజనేయ స్వామి పూజలో పాల్గొన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ ఈ కార్యక్రమంలో కేతావత్ శ్రీను నాయక్, కిరణ్ నాయక్, రమేష్ స్వామి,చందు స్వామి, జైపాల్ నాయక్,చారి, ఆంజనేయ, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజకు రావాలని ఆహ్వాన పత్రికను కేతావత్ భీల్యానాయక్‌కి అందజేసిన అయ్యప్ప స్వాములు

దేవరకొండ, నవంబర్ 15 (వార్త వేదిక సూర్య): చింతపల్లి మండలం లోని పోలేపల్లి రాంనగర్ గ్రామంలో తేదీ 30:11:2025 నాడు జరిగే శ్రీ అయ్యప్ప



స్వామి మహా పడి పూజకు ముఖ్యఅతిథిగా రావాలని ఆహ్వాన పత్రికను బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులూ కేతావత్ భీల్యానాయక్ గారికి హైద్రాబాద్ లోని వారి నివాసం లో కలిసి ఆహ్వాన పత్రికను అందజేసిన అయ్యప్ప స్వాములు

## ఆంజనేయ స్వామిని దర్శించుకున్న బిఆర్ఎస్ నాయకులు వడ్త్యా రమేష్ నాయక్ నాయక్

దేవరకొండ, నవంబర్ 15 (వార్త వేదిక సూర్య): దేవరకొండ పట్టణంలో శనివారం రోజు ఉదయం తుల్జామా కుంట లో కొలువైన ఆంజనేయ స్వామి అభిషేకం



మరియు పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించిన బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్.. ఈ కార్యక్రమంలో గెలువయ్య ఎన్ ఎన్ చారి మరియు స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశం,పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న కేతావత్ భిల్యా నాయక్

దేవరకొండ, నవంబర్ 15 (వార్త వేదిక సూర్య): బీల్యా నాయక్ బంధువు బాణావత్ మౌనిక, రమేష్ నాయక్ హైదరాబాద్ గుర్రంగూడ లో నూతన గృహం



నిర్మించగా ఆ గృహ ప్రవేశంతో పాటు పిల్లల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులు హర్షిత్ నాయక్ , వేదాన్ని లను ఆశీర్వాదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ ఈ కార్యక్రమంలో కిరణ్ నాయక్, అశోక్,జటావత్ మోతిరాం, మున్న, తదితరులు పాల్గొన్నారు

## వివాహా మహోత్సవంలో పాల్గొన్న జాలే నరసింహారెడ్డి

దేవరకొండ, నవంబర్ 15 (వార్త వేదిక సూర్య): శనివారం చందంపేట మండలం లోని చిత్రియాల గ్రామానికి చెందిన శ్రీమతి శ్రీ పోలగొని అంజమ్మ వెంకటయ్య గౌడ్ గార్ల కుమారుడు ( కొండల్ గౌడ్ గౌతమి) ల దేవరకొండ పట్టణంలోని డిండి



రోడ్డు లో వైష్ణవి ఫంక్షన్ హాల్లో జరిగిన వివాహా మహోత్సవ కార్యక్రమంలో సతీ సమేతంగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన పీసీసీ సభ్యులు & పిఏసిఎస్ చైర్మన్ జాలే నర్సింహారెడ్డి ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు వెంకటయ్య, బందేల తిరుపతయ్య, డీలర్ శంకర్, జూలూరి మహేష్, మరియు తదితరులు పాల్గొన్నారు

# పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్లగొండ,నవంబర్ 15 (వార్త వేదిక సూర్య): పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పై శనివారం ఆమె గృహనిర్మాణ శాఖ పీడి,ఆర్డీవోలు, తహసిల్దార్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో దాదాపుగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తయ్యాయని ,ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పారదర్శకంగా పంపిణీ చేయాలని అన్నారు .ఇందులో భాగంగా బుధవారం నాటికి లబ్ధిదారుల జాబితాలను రూపొందించాలని, లబ్ధిదారులు ఎక్కువగా ఉన్నచోట శుక్రవారం లాటరీ ద్వారా ఎంపిక చేయాలని, ఎంపికైన లబ్ధిదారులకు. ఇండ్లను పంపిణీ చేసేందుకుగాను శనివారం నాటికి ప్రొసీడింగ్స్ సిద్ధం చేయాలని, సంబంధిత శాసనసభ్యుల సమ్మతితో స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా మంత్రుల ద్వారా లబ్ధిదారులకి ఇండ్లను పంపిణీ చేసే కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.



డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో ఎలాంటి ఆరోపణలకు తావివ్వకుండా, జీవోలోని నియమ, నిబంధనల ప్రకారం ప్రక్రియ మొత్తం నిర్వహించాలని, ప్రత్యేకించి లాటరీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసే కార్యక్రమం మొత్తం వీడియోగ్రఫీ చేయించాలని అన్నారు. గృహ నిర్మాణ శాఖ పీడీ తోపాటు, ఆర్డీవోలు లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షించాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా మండలాల వారిగా పూర్తి అయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, తయారు చేయాల్సిన ప్రొసీడింగ్స్, తదితర అంశాలపై మాట్లాడారు. కొన్ని ఇళ్లకు ఇదివరకే ప్రభుత్వం చెల్లింపులు చేయడం జరిగిందని, లబ్ధిదారులకు కేటాయించిన తర్వాత తక్కిన బ్యాలెన్స్ మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాలోపే నేరుగా జమ చేయడం జరుగుతుందని ,ఈ విషయాన్ని లబ్ధిదారులకు తెలియజేయాలని ఆమె గృహ నిర్మాణ శాఖ పి డి రాజ్ కుమార్ ను ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రులు, శాసనసభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు అందరిని భాగస్వామ్యం చేయాలని ఆమె ఆదేశించారు. రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, ఆర్డీవోలు అశోక్ రెడ్డి, రమణారెడ్డి, తహసిల్దార్లు, తదితరులు మాట్లాడారు.

## ఆర్టీసీ రిక్వెస్ట్ బస్‌స్టాప్ ఏర్పాటు చేయాలని..

# ఆర్టీసీ అసిస్టెంట్ రీజినల్ మేనేజర్‌కి వినతి



నల్లగొండ,నవంబర్ 15 (వార్త వేదిక సూర్య): చందనపల్లి గ్రామంలోని పజ్జూర్ జంక్షన్ వద్ద ఆర్టీసీ రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయాల్సిందిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున గారు డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం నల్గొండ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీసీ అసిస్టెంట్ రీజినల్ మేనేజర్ వెంకటమ్మ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చందనపల్లి-పజ్జూర్ జంక్షన్ ద్వారా విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, గ్రామస్థులు ప్రతిదినం ఎక్కువగా రాకపోకలు సాగిస్తున్నారని, ఈ ప్రాంతంలో రిక్వెస్ట్ బస్టాప్ ఏర్పాటు చేస్తే పజ్జూరు, ఎర్రగడ్డలగూడెం, వెంకటాద్రిపాలెం, ఇండ్లూరు, రామారామం గ్రామాల ప్రజలకు పెద్ద సౌకర్యం కలుగుతుందని,నల్లగొండ నుండి సూర్యాపేట, సూర్యాపేట నుండి నల్లగొండకు వెళ్లే ప్రతి ఆర్ టి సి బస్ చందనపల్లి వద్ద ఆగేలా ఏర్పాటు చేయాలని కోరారు. అదే విషయంపై ఎంఎల్సీ, నెల్లికంటి సత్యం కూడా డిఎం కి అధికారిక లేఖ రాసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, మండల కార్యదర్శి నడపరాజు సైదులు, మండల కమిటీ సభ్యులు కొండ వెంకన్న, పూలే సత్యనారాయణ, బొల్లు రవీందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగులు, నోట్ బుక్స్, పండ్లు పంపిణీ

దేవరకొండ, నవంబర్ 15 (వార్త వేదిక సూర్య): కే ఎం పీ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొత్తభావి గ్రామ ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులకు బ్యాగులు, కంపాక్స్ బాక్సులు, పెన్సిల్ బాక్స్ లు, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. కొండమల్లేపల్లి పట్టణం హైదరాబాదు రోడ్డులో గల ఎస్ వి మొబైల్స్ మరియు ఎలక్ట్రానిక్స్ యజమాని కూన భానుచందర్, ఏరుకొండ రాము. హెూటల్ -7, జితేందర్ యాదవ్, నల్గొండ రోడ్డులోని ఎస్ వి మార్బుల్స్ యజమాని పి సైదులు తమ ఆర్థిక సహకారంతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు కేఎంపి హెల్పింగ్ హాండ్స్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేఎంపి హెల్పింగ్ హాండ్స్ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులు మంచి నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. బాలల దినోత్సవం వారోత్సవాలలో భాగంగా కొత్తబావి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కొంతమేర సహాయ సహకారాలు అందించామన్నారు.నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని అన్నారు. ప్రతి ఒక్కరు ఉన్నత విద్యను



అభ్యసించి ఉన్నతంగా ఎదిగి తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మా వంతుగా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఈ సందర్భంగా సూచించారు. చదువుతోపాటు క్రీడలు, పాటలు, నృత్యం, సామాజిక సేవా కార్యక్రమాలలో పాలుపంచు కోవాల



న్నారు. ఈ కార్యక్రమంలో ఏరుకొండ.రాము, విప్పలపల్లి జితేందర్ యాదవ్, కూన భానుచందర్, దండు రవికుమార్,పి సైదులు, అలుగుబెల్లి నాగార్జున రెడ్డి, లక్ష్మీ మహారాజ్, పిల్లి కృష్ణ,మావిళ్ళ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన వైద్య సేవలు అందించాలి : నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట, నవంబర్ 15 (వార్త వేదిక సూర్య): రామన్నపేట మండల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించి మంచి పేరు ప్రఖ్యాతులు పొందాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. శనివారం నాడు పట్టణంలోని కొమ్మాయిగూడెం రోడ్డులో అక్కెనపల్లి నాగేష్ ఏర్పాటు చేసిన రితిక క్లినిక్,మెడికల్ హాల్ & డయాగ్నస్టిక్ సెంటర్ ప్రారంభించి మాట్లాడారు. ముఖ్య అతిథులుగా డాక్టర్ కె అరుణాదేవి, ఎండి, డీజీవో డాక్టర్.కే వేణుగోపాల్ హాజరయ్యారు.

సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించాలని సూచించారు.నిర్వాహకులు అక్కెనపల్లి నాగేష్ మాట్లాడుతూ వైద్య సేవలో 20 సంవత్సరాలు అనుభవం కలిగిన డా.అరుణాదేవితో వైద్య సేవలు నిర్వహిస్తున్నామని మండల ప్రజలు వైద్య సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. గర్భిణి మరియు స్త్రీల ప్రత్యేక వైద్య



నిపుణులు డా..కే.అరుణాదేవి ప్రతిరోజూ ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం ఒకటి గంటల వరకు వైద్య సేవలు అందిస్తారని మండల ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇక్కడ అన్ని రకాల రక్త మూత్ర,షుగర్, లిఫిడ్ ప్రొఫైల్,లివర్ ఫంక్షన్, థైరాయిడ్,ఎలక్ట్రోలైట్స్,డెంగ్యూ తదితర రక్త పరీక్షలు మూత్ర పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, గుత్తా నర్సిరెడ్డి,గోదాసు పృథ్వీ రాజ్,జెల్ల వెంకటేష్,రామిని రమేష్, వనం చంద్రశేఖర్,బండ దామోదర్ రెడ్డి,బొడ్డు సురేందర్ రావు,కోట సుధాకర్,ఎండి అక్రమ్, నక్క యాదయ్య,చలమల్ల లింగారెడ్డి,పల్లపు రాములు, బొంత మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం

ఆత్మకూరు (ఎం), నవంబర్ 15 (వార్త వేదిక సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం యాదగిరిగుట్ట పట్టణంలో ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య వారి కార్యాలయంలో మండల కేంద్రానికి చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,ప్యాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి,తాజా మాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా,తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ ,ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు పోతగాని మల్లేశం,మత్స్య పారిశ్రామిక సంఘం మండల అధ్యక్షులు ఎద్దు వెంకన్న,శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మెన్ గుండెగాని ఐలయ్య,బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎలగందుల శ్రీనివాస్,ఎన్ఎస్యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి



తొండల అనిల్ కుమార్ గౌడ్,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుండెగాని కిరణ్,ఎన్ఎస్యూఐ పట్టణ అధ్యక్షులు లోడి మహేష్ నాయకులు సారగండ్ల నరేష్,ఎలగందుల సైదులు,చేపూరి సోమేశ్వర్ సాయి,ఉగ్గె ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా 93 కేసులు పరిష్కారం

రామన్నపేట, నవంబర్ 15 (వార్తా వేదిక సూర్య): రామన్నపేట కోర్టు పరిధిలో మొత్తం 93 కేసులకు పరిష్కారం లభించింది. శనివారం రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్



సివిల్ కోర్టు జడ్జి, అదనపు ఇంఛార్జి ఎస్.శిరీష కోర్టు హాల్ లో ప్రత్యేక లోక్ అధాలత్ ను నిర్వహించారు. రామన్నపేట జ్యుడిషియల్ సంబంధించి రామన్నపేట, వలిగొండ, మోత్కూరు, అడ్డగుడూరు స్టేషన్ పరిధిలో క్రిమినల్ కేసులు, ప్రీ లిటికేషన్, భూ వివాద కేసులు 77, ఇతర పిట్టి కేసులు 16 పరిష్కరించుకున్నారు. అనంతరం జడ్జీ మాట్లాడుతూ క్షణిక ఆవేశాలతో అప్పటి పరిస్థితులలో కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ డబ్బులు, సమయం వృధా చేసుకోవడం బదులు రాజమార్గమే రాజమార్గంగా కోర్టు పరిధిలో నిర్వహించే లోక్ ఆధాలత్ వినియోగించుకొని సమస్యలు పరిష్కరించుకోవ డానికి కక్షిదారులు ముందుకు రావాలని తెలిపారు. కోర్టు ప్రాంగణంలో లీగల్ సర్వీసెస్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం లు కలిసి పోలీస్ సిబ్బంది సమక్షంలో వివిధ రకాల కేసులు నిమిత్తం కోర్టు కి వచ్చిన వారికి లీగల్ సర్వీసెస్ ద్వారా కేసులు పరిష్కరించుకునే మార్గాలు, సూచనలు అందజేశారు. అనంతం వారికి లోక్ అదాలత్, లీగల్ సర్వీసెస్ కి సంబందించిన బ్రోచర్ లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో అద్వకేట్ లు, వివిధ పోలీస్ స్టేషన్ ల సిబ్బంది, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## మెరుగైన వైద్య సేవలు అందించాలి

**-బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

దేవరకొండ, నవంబర్ 15 (వార్త వేదిక సూర్య): వైద్య సేవల కోసం ఆస్పత్రికి వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు. శనివారం హైదరాబాద్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఏవీఎస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్పిటల్ ఏర్పాటు చేయడం అభినందనీయం అని ఆయన అన్నారు. అనంతరం మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్‌ని సన్మానించారు.ఆయన వెంట మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, మునిదార్ రెడ్డి, రవి ప్రకాష్ రెడ్డి, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



దేవరకొండ, నవంబర్ 15 (వార్తా వేదిక సూర్య): నూతన గృహప్రవేశం కార్యక్రమంలో మాజీ మంత్రి జానారెడ్డితో కలిసి పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



### గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలకు అలవాటు పడి

# యువత భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

**కోరుట్ల, నవంబర్ 15 (వార్తా వేదిక సూర్య):**
కొరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని అయిలాపూర్ గ్రామంలో శనివారం రోజున గంజాయి మత్తు పదార్థాలతో ప్రమాదాలు, చట్టపరమైన పరిణామాలు యువతలో పెరుగుతున్న మత్తు పదార్థాల దుర్వినియోగాన్ని అరికట్టే ఉద్దేశ్యంతో గంజాయి మత్తు పదార్థాల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక యువత, ప్రజలు హాజరయ్యారు.



ఈ సందర్భంగా కొరుట్ల సీఐ బి, సురేష్ బాబు ఎస్ఐ రామచంద్రం మాట్లాడుతూ డ్రగ్స్ వ్యక్తి జీవితాన్ని శారీరకంగా, మానసికంగా ఎలా నాశనం చేస్తాయో వివరించారు. ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం డ్రగ్స్ వినియోగం, కొనుగోలు, అమ్మకం, రవాణా వంటి నేరాలకు కఠినమైన శిక్షలు ఉంటాయని ప్రజలకు అవగాహన కల్పించారు. పోలీసు అధికారులు యువతను మంచి అలవాట్ల వైపు మళ్లిస్తూ, నశింపజేసే పదార్థాల నుండి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినప్పుడు వెంటనే పోలీసులను సమాచారమివ్వాలని ప్రజలను కోరారు.

# అయోడిన్ లోపం వలన వచ్చే వ్యాధులపై అవగాహన

**రామన్నపేట, నవంబర్ 15 (వార్తా వేదిక సూర్య):** రామన్నపేట మండల పరిధిలోని ఇంద్రపారనగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అయోడిన్ లోపం వల్ల వచ్చే వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జి.గోపాల్ హెచ్ ఇ ఓ మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులు సిగరెట్లు, బీడీలు, గుట్కా, జర్దా, పాన్ మసాలా,




తంబాకు వంటివి వాడకూడదని, చెడు వ్యసనాలు బారిన పడకూడదని, పొగాకు వాడకం వల్ల కలిగే క్యాన్సర్ ముఖ్యంగా నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, గొంతు క్యాన్సర్,శ్వాస సంబంధిత వ్యాధులు, గుండె సంబంధ మైన సంభవిస్తాయని తెలియజేశారు. యువత చెడు అలవాట్లకు అలవాటు కావొద్దని, మాదాక ద్రవ్యలకు అలవాటు కావద్దని తెలియచేసినారు. అయిడిన్ లోపం వలన థైరా యిడు, గొయిటర్, బుద్ధిమాంద్యం, ఎదుగుదల లోపిస్తాసి అని అందరూ అయోడిజడ్ సాల్ట్, ఉదయించే సూర్యుని గుర్తు ఉన్న ఉప్పును వాడవాలెనని తెలియజేసినారు. వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేత లకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ శేఖర్, ఏఎన్ఎంలు అరుంధతి, సునీత, ఆశ బాలమణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థిగా

# నవీన్ యాదవ్ విజయం పట్ల హర్షం

**మోత్కూరు, నవంబర్ 15 (వార్తా వేదిక సూర్య):**
జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థిగా వల్లాల నవీన్ యాదవ్ 25 వేల ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందడం పట్ల బీసీ రిజర్వేషన్ సాధన సమితి మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం నాడు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారని, చెప్పారు. నవీన్ యాదవ్ సామాజిక సేవలు గుర్తించిన ఆ నియోజకవర్గ ప్రజలు ఈ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ జూబ్లీహిల్స్ ప్రజలు గుర్తించి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో బ్రహ్మరథం పట్టారని తెలిపారు. నవీన్ సేవలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారని, నేడు ఎమ్మెల్యేగా గెలిచిన నవీన్ యాదవ్‌కు శ్రీనివాస్ యాదవ్ అభినందనలు తెలిపారు.



### పగిళ్ల గీరారెడ్డికి నివాళులర్పించిన మునుగోడు నియోజకవర్గం

# కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్

**చౌటుప్పల్,నవంబర్ 15 (వార్తా వేదిక సూర్య):**
ఈరోజు చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామానికి చెందిన పగిల్ల గిరా రెడ్డి అకాల మరణం చెందారు. ఇట్టి విషయం తెలుసుకున్న మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ గారు పగిళ్ల గీరారెడ్డి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, మాజీ వైస్ ఎంపీపి ఉప్పు భద్రయ్య, మాజీ ఎంపీటీసీ కాసర్ల శ్రీనివాసరెడ్డి, జిల్లా కాంగ్రెస్



ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాచకొండ భార్గవ్, గ్రామ శాఖ అధ్యక్షులు వల్లబోతూ నారాయణ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు జువ్వి నరసింహ, బ్లాక్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు ఊదరి శంకర్,యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఊదరి నరసింహ, యువజన కాంగ్రెస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు డాకోజి సతీష్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు దాసరి గణేష్, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరెగూడెం పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ పంపిణీ

**చౌటుప్పల్ నవంబర్ 15 (వార్తావేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అరెగూడెం ప్రధానోపాధ్యాయురాలు చకిలం కవిత అధ్యక్షతన జరిగిన స్పోర్ట్స్ యూనిఫామ్ పంపిణీ కార్యక్రమంలో కీ.శే. తడకమల్ల యాదగిరి రావు జ్ఞాపకార్థము వారి కుమారుడైన తడకమల్ల సందీప్ కుమార్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆరెగూడెం విద్యార్థిని విద్యార్థులకు లక్షా పదివేల రూపాయల విలువ గల 200 జతల స్పోర్ట్స్ యూనిఫామ్‌లను బహుకరించారు. ఈ కార్యక్రమానికి చౌటుప్పల్ మండల విద్యాధికారి గురువా రావు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పంతంగి సత్యనారాయణ, ఏ పి సి చైర్ పర్సన్, మునగాల అఖిల ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులు చక్కగా విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, నేటి బాలలే రేపటి పౌరులని, అలాగే విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ బహుకరించిన దాతలకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లింగస్వామి పార్వతీ ,భాగ్యరేఖ, జ్యోతి బాలమణి,శ్రీలత, అంగన్వాడీ టీచర్లు మంజుల, సునీత, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



### బాల్య వివాహాలు, డ్రగ్స్ నివారణ కొరకు

# గుండ్రాంపల్లి అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**గుండ్రాంపల్లి, నవంబర్ 15 (వార్తా వేదిక సూర్య):**
గుండ్రాంపల్లి అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బడవో బేటి బచావో కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాల నిర్మూలన డ్రగ్స్ నివారణ కొరకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీ. డబ్ల్యూ. ఓ కృష్ణవేణి. ఐసిడిఎస్. సిడిపిఓ లావణ్యలు పాల్గొని బాల్యవివాహాలతో ఎన్నో అనర్థాలు జరుగుతాయని. వాటిని నివారించేందుకు బాల్యవివాహాలను అరికట్టాలని అని అన్నారు. అక్రమ దత్తత.చట్టబద్ధతమైన దత్తత గురించి. లైంగిక వేధింపులు. అక్రమ రవాణా రక్తహీనత. పోషణ న్యూట్రిషన్ గురించి మరియు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను తెలియజేశారు. అలాగే బాలికపై బ్యాడ్ టచ్ కు టచ్ గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వెలిమినేడు సెక్టర్ సూపర్వైజర్ నాగమణి.జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీరమాదేవి. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హేమలత. అంగన్వాడి టీచర్లు పి. లక్ష్మమ్మ. బి. శమంత. బి ఇందిరా డి. కలమ్మ అంగన్వాడి ఆయాలు కవిత. కిష్టమ్మ. అమరావతి. లక్ష్మమ్మ. బాలికలు బాలింతలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సిపిఐ ప్రచార జాతను జయప్రదం చేయండి

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తీర్పారి వెంకటేశ్వర్లు**

**గట్టుప్పల, నవంబర్ 15 (వార్తా వేదిక సూర్య):** నవంబర్ 15 నుండి21 వరకు గద్వాల నుండి ప్రారంభమై కొత్తగూడెం వరకు నిర్వహించే సిపిఐ ప్రచార జాతను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తీర్పార్ వెంకటేశ్వర్లు కోరారు. శనివారం గట్టుప్పల మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సిపిఐ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయాలని అందుకు ప్రజలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. దేశ స్వాతంత్ర అనంతరం తెలంగాణలో నిజాం నిరంకుశ పాలన అంతం అందించడంలో సిపిఐ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని ముందుండి నడిపిందని గుర్తు చేశారు.

దేశంలో ప్రజల హక్కుల కోసం ప్రాణ త్యాగాలు చేసిన చరిత్ర సిపిఐ దని కొనియాడారు. పాలకులు ప్రజా సమస్యలను పరిష్కరించ చేయడంలో విఫలమయ్యారని ఆరోపించారు. కేంద్రంలోని బిజెపి మాత విచ్ఛిన్నకర రాజకీయాలను చేస్తుందని అన్నారు .డిసెంబర్ 26న ఖమ్మంలో సిపిఐ 100 సంవత్సరాల ముగింపు సభకు వేలాదిగా తరలి రావాలని కోరారు. ఇటీవల జిల్లాలో కురిసిన తుఫాన్ భారీ వర్షాలకు నష్టపోయిన వరి పత్తి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు .ప్రతి రైతు ఎకరాకి 50వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ



సమావేశంలో మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్ కార్యవర్గ సభ్యులు రాపోలు నా సత్తయ్య ధనంజయ లక్ష్మయ్య కారింగు శ్రీను ముత్యం ధర్మయ్య యాదయ్య లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాలో తెలంగాణ కనెక్ట్స్ కార్యక్రమం

### రాష్ట్రానికి పెట్టుబడులు లక్ష్యంగా ముందుకు

**హైదరాబాద్,నవంబర్15(వార్త వేదిక సూర్య):**
తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు తేవడమే లక్ష్యంగా పరిశ్రమశాఖ ఆధ్వర్యంలో అమెరికాలోని పలు నగరాల్లో తెలంగాణ కనెక్ట్స్ 2025 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దీన్ని లక్ష్యం విదేశాలలో ఉన్న పెద్ద పెట్టుబడిదారులను, అక్కడ స్థిరపడిన తెలుగు ఎన్నారైలను తెలంగాణంలో పెట్టుబడులు పెట్టడానికి ఆహ్వానించడమే. తెలంగాణ ఎంత వేగంగా అభివృద్ధి చెందుతోంది, ఇక్కడ పెట్టుబడులు పెడితే ఎంత లాభం ఉంటుందో ఈ కార్యక్రమాల్లో వివరిస్తున్నారు. ఈ కార్యక్రమం అమెరికాలోని న్యూ మెక్సికో, న్యూజెర్సీ, వర్జీనియా, నార్త్ కరోలినా నగరాలలో జరుగుతుంది. నవంబర్ 21 న్యూ మెక్సికో, నవంబర్ 25న న్యూజెర్సీ, నవంబర్ 29న వర్జీనియా, డిసెంబర్ 2 నార్త్ కరోలినాలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. డిసెంబర్ 6న అట్లాంటాలో పెద్ద సదస్సు జరుగుతుంది. ఈ కార్యక్రమానికి డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్, జార్జియాలోని భారత కాన్సుల్ జనరల్ రమేష్ బాబు లక్ష్మణన్ హాజరుకానున్నారు. డాక్టర్ ఖాన్ తమ ప్రసంగంలో తెలంగాణలో ఉన్న పెట్టుబడి దారులకు అనుకూలమైన వాతావరణాన్ని వివరిస్తారు. రాష్ట్రంలో వేగంగా విస్తరిస్తున్న పారిశ్రామిక, ఆర్థిక రంగాలతో లోతైన సహకారాన్ని పెంచేందుకు ఆయన ప్రోత్సహిస్తారు.రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేశంలోనే అత్యంత ప్రగతిశీల, వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలలో తెలంగాణ ఒకటిగా అవతరించిందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్రం పెట్టుబడిదారులకు ముఖ్యమైన ప్రయోజనాలను అందిస్తోంది.

# పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు

**హైదరాబాద్,నవంబర్15(వార్త వేదిక సూర్య):**
తెలంగాణ రాష్ట్రంలోని పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ అధికారులు శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో సుమారు రూ. 2.51 లక్షలు మేర లెక్కల్లో చూపని నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా, 289 రిజిస్ట్రేషన్ పత్రాలు ప్రజలకు చేరకుండా కార్యాలయాల్లోనే ఉండిపోయినట్లు గుర్తించారు. అధికారుల అనుమతి లేకుండానే 19 మంది ప్రైవేటు వ్యక్తులు, అలాగే 60 మంది డాక్యుమెంట్ రైటర్లు కార్యాలయాల్లో సంచరిస్తున్నట్లు గుర్తించారు. పలు కార్యాలయాల్లో సీసీటీవీ కెమెరాలు పనిచేయడం లేదని కూడా అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా 13 మంది సబ్ రిజిస్ట్రార్ అధికారుల నివాసాల్లో కూడా ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. వారి ఇళ్లలో పెద్ద మొత్తంలో నగదు, బంగారు ఆభరణాలు, ఆస్తి పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# ఎస్ఎస్ఎంబి29 పేరు 'వారణాసి'



## తొలిసారి శ్రీరాముడిగా మహేశ్‌బాబు

సూపర్‌స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ పాన్‌వరల్డ్ ప్రాజెక్ట్‌కు అధికారికంగా 'వారణాసి' అనే టైటిల్‌ను టీమ్ ప్రకటించింది. భూమ్మీద తొలినగరంగా ప్రసిద్ధి చెందిన ఆధ్యాత్మిక క్షేత్రం, దేవతల నివాసం, విశ్వనాథ నివాసం కాశీ.. ఆ వారణాసినే కథావస్తువుగా ఎంచుకుని రాజమౌళి మలచిన విశ్వచిత్రం వారణాసి. పురాణేతిహాసాల సమాహారంగా చిత్రాన్ని మలుస్తున్నట్లు టైటిల్ గ్లింప్స్ చూస్తే అర్థమవుతుంది.బాద్‌లో నిర్వహించిన గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్‌లో విడుదల చేసిన టైటిల్ గ్లింప్స్ వీడియో ప్రేక్షకుల్లో మెరుపుగా పాకింది. 3 నిమిషాల 40 సెకన్ల నిడివి గల ఈ విజువల్ ప్రెజెంటేషన్‌లో ఒక్క డైలాగ్ కూడా లేకుండా అద్భుతమైన గ్రాఫిక్స్, పురాణ నేపథ్యం, యుగాల మధ్య ప్రయాణం వంటి అంశాలను రాజమౌళి అత్యున్నత స్థాయికి తీసుకెళ్లారు. వీడియో చివర్లో మహేష్ బాబు నందిపై సవారీ చేస్తూ, చేతిలో త్రిశూలంతో, మెడలో నంది లాకెట్‌తో కనిపించిన క్షణమే సోషల్ మీడియా మొత్తం వైబ్రేషన్స్‌తో నిండిపోయింది. ఈ ప్రత్యేక లుక్‌ను చూసి ప్రేక్షకులు "రుద్రుడిగా మహేశ్ ఇక ఓ కొత్త అధ్యాయం మొదలు" అంటూ సంబరాలు చేసుకున్నారు. రామోజీ ఫిల్మ్ సిటీలో భారీ ఎత్తున జరిగిన ఈ ఈవెంట్‌లో నటీనటుల పరిచయాలు, కథకు సంబంధించిన పలు క్లూస్ కూడా ఇచ్చారు. ఊహించినట్లే చిత్రం పేరు వారణాసి. ఈ ఈవెంట్‌లో సంగీత దర్శకుడు కీరవాణి తనదైన స్టైల్‌లో మాట్లాడుతూ అనుకోకుండా ఒక కీలక సమాచారం బయటపెట్టారు. "ఇది 2027 సమ్మర్‌లో మీ ముందుకు రాబోతుంది" అంటూ ఆయన ఇచ్చిన హింట్‌తో సినిమా రిలీజ్ ప్లాన్ స్పష్టమైంది. మహేష్ బాబు అభిమానుల గుండెల్లో 'ఫ్లాట్? కొనుగోలు చేశాను' అనే పోకిరి స్టైల్ డైలాగ్‌ను కూడా కీరవాణి పవర్‌ఫుల్ టోన్‌లో చెప్తూ ప్రేక్షకులను అలరించారు.

### శ్రీరామచంద్రుడిగా మహేశ్? బాబు - రాజమౌళి భావోద్వేగం

మరోవైపు దర్శకుడు రాజమౌళి ఈ చిత్రానికి సంబంధించి తన భావోద్వేగ ప్రయాణాన్ని పంచుకుంటూ,మహేశ్? బాబును రాముడి పాత్రలో మొదటిసారి చూసినప్పుడు తన రోమాలు నిక్కబొడుచుకున్నాయని తెలిపారు. "రామాయణంలోని ఒక ముఖ్య ఘట్టం మా కథకు ఆధారం. మాటల్లో చెప్పలేనంత భారీ స్థాయి భావోద్వేగాన్ని ఈ వీడియో తెలియజేస్తుంది" అని వివరించారు.దీన్ని బట్టి మహేశ్?బాబు కాసేపు రాముడిగా కూడా కనిపించబోతున్నారన్న విషయం స్పష్టమైంది. మొట్టమొదటిసారి సూపర్‌స్టార్ మహేశ్ ఒక పౌరాణిక పాత్రలో నటించడం విశేషం. ట్రైలర్ విడుదల సమయంలో వచ్చిన సాంకేతిక సమస్యను ప్రస్తావిస్తూ ఆయన భావోద్వేగానికి గురైన తీరు ప్రేక్షకులను కదిలించింది.

### ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ శక్తివంతమైన పాత్రలు

వారణాసి చిత్రంలో ప్రియాంక చోప్రా 'మందాకిని' పాత్రలో కనిపించనుండగా, ఆ పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ ఇప్పటికే వైరల్



అయింది. సాంప్రదాయ చీరలో గన్ పట్టుకుని ఉన్న ఆమె యాక్షన్ అటిట్యూడ్ అభిమానుల్లో ఆసక్తిని రగిలించింది. మరోవైపు మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ 'కుంభ' అనే విలన్ పాత్రలో నటిస్తున్నారు. ఆయన లుక్‌పై వచ్చిన మీమ్స్, ట్రోల్స్ సినిమా మీదున్న భారీ అంచనాలను మరింత పెంచాయి.




అదేవిధంగా ఈ చిత్రాన్ని ఒరిజినల్ ఐమ్యాక్స్ ఫుల్-స్క్రీన్ ఫార్మాట్‌లో షూట్ చేస్తున్నామని రాజమౌళి ప్రకటించడం విశేషం. హాలీవుడ్ స్థాయి విజువల్స్ అందించడానికి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలను పరిచయం చేస్తున్నామని చెప్పారు.

మొత్తానికి మహాభారతం తన కల అని చెప్పిన దర్శకధీరుడు, ముందుగా రామాయణ ఘట్టాలను చిత్రీకరిస్తానని ఊహించలేదు. అసలు రాముడికి, వారణాసికి సంబంధమేమిటో, ఆకాశం నుండి రాలిపడిన



గ్రహశకలం శాంభవి, ఎద్దుపై స్వారీ చేస్తూ, త్రిశూలంతో కనిపించిన కథానాయకుడు రుద్ర, యుగాల మధ్య సంబంధాన్ని చూపుతూ సాగిన ఈ గ్లింప్స్? ఆద్యంతం కట్టిపడేసింది. ఎక్కడా ఒక్క డైలాగ్? లేకుండా, కేవలం బిజీఎంతో, విజువల్ వండర్?లా ఐమ్యాక్స్? ఫార్మాట్లో ప్రదర్శించిన ఈ 3 నిముషాల వీడియో ఇప్పుడు సోషల్?మీడియాలో ట్రెండ్?సెట్టర్? అయింది.

# ఐబొమ్మ నిర్వాహకుడు అరెస్ట్..

టాలీవుడ్ నిర్మాతలకి కొన్నాళ్లుగా చుక్కలు చూపిస్తున్న వెబ్‌సైట్ ఐబొమ్మ. ముఖ్యంగా ఓటీటీ, పైరసీ కంటెంట్‌ని విచ్చలవిడిగా ఆన్‌లైన్‌లో తమ వెబ్‌సైట్‌లో పెట్టేస్తుంది ఐబొమ్మ. ఎన్నిసార్లు నిర్మాతలు దీనిపై ఫిర్యాదు చేసినా ఇప్పటివరకూ ఐబొమ్మ కీలక నిర్వాహకుల్ని మాత్రం పోలీసులు పట్టుకోలేకపోయారు. అయితే తాజాగా ఈ కేసులో బిగ్గెస్ట్ బ్రేక్ వచ్చింది. ఐబొమ్మ కీలక నిర్వాహకులు ఇమ్మడి రవిని తాజాగా పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. దమ్ముంటే పట్టుకోరా షెకావత్.. పట్టుకుంటే వదిలేస్తా సిండికేట్".. అనే డైలాగ్ పుష్ప 2లో ఎంత ఫేమస్ అయిందో తెలిసిందే. అయితే ఇదే రేంజ్‌లో తెలంగాణ పోలీసులకి గతంలో ఐబొమ్మ వార్నింగ్ ఇచ్చింది. మమ్మల్ని పట్టుకోవాలని చూస్తే మా దగ్గరున్న ఎంతోమంది సమాచారాన్ని లీక్ చేస్తామంటూ పోలీసులకే ఓపెన్ వార్నింగ్ ఇచ్చారు ఐబొమ్మ నిర్వాహకులు.అయితే ఈ వార్నింగ్‌ని అంతే సీరియస్‌గా తీసుకున్న తెలంగాణ పోలీసులు అప్పటి నుంచి ఐబొమ్మ నిర్వాహకుల్ని పట్టుకోవడానికి చాలా ప్రయత్నాలు చేస్తున్నారు. మొత్తానికి ఈ కేసు తాజాగా కీలక మలుపు తిరిగింది. ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని పోలీసులు తాజాగా అరెస్ట్ చేశారు. కూకట్‌పల్లిలో అతడ్ని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. కరేబియన్ దీవుల్లో ఉంటూ ఐబొమ్మ వెబ్‌సైట్‌ని నిర్వహిస్తున్న రవి.. నిన్న ఫ్రాన్స్ నుంచి హైదరాబాద్ వచ్చాడు. ఈ విషయం




తెలుసుకున్న పోలీసులు పక్కా స్కెచ్‌తో రవిని అరెస్ట్ చేశారు. ఐబొమ్మ వెబ్‌సైట్ ద్వారా ఓటీటీ, పైరసీ కంటెంట్‌ని రవి ఆన్‌లైన్‌లో పెడుతున్నాడు. రవి తన భార్యతో విడిపోయి ఒంటరిగా ఉంటున్నట్లు సమాచారం. ఇక రవి అకౌంట్‌లో ఉన్న రూ.3 కోట్లను పోలీసులు ఫ్రీజ్ చేశారట. తెలుగు సినీ నిర్మాతల ఫిర్యాదుతోనే ఈ అరెస్ట్ జరిగింది. దమ్ముంటే పట్టుకోవాలంటూ గతంలో పోలీసులకి కూడా రవి సవాల్ చేశాడు. ప్రస్తుతం సర్వర్లలో ఉన్న పైరసి కంటెంట్‌ని పోలీసులు చెక్ చేస్తున్నారు. గతంలో తమ వెబ్‌సైట్ ద్వారా పోలీసులకి ఐబొమ్మ నిర్వాహకులు వార్నింగ్ ఇచ్చారు. "సినీ ఇండస్ట్రీలో కొంతమంది మాపై పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కానీ మేం ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజులు, సబ్‌స్క్రిప్షన్లు వసూలు చేయడం లేదు. మా సైట్లో అన్ని సినిమాలు ఉచితంగానే చూడొచ్చు. హీరోలకు వందల కోట్ల రూపాయలు రెమ్యునరేషన్లు ఇస్తున్నారు. విలాసవంతమైన ట్రిప్పులు నిర్వహించి వాటి భారాన్ని సామన్యులపై వేస్తారా. సినీ ఇండస్ట్రీ నష్టాలకు కారణం మేం కానే కాదు.. నిర్మాతలు, హీరోలే దీనికి కారణం. సినిమా బడ్జెట్లో ఎక్కువ శాతం హీరోల రెమ్యునరేషన్లకే వెళ్లిపోతుంది. విదేశాల్లో షూటింగుల పేరుతో బడ్జెట్‌ని విపరీతంగా పెంచేస్తున్నారు. అదే ఇండియాలో షూటింగ్ చేస్తే ఖర్చు తగ్గుతుంది. అనవసర ఖర్చు పెట్టేసి దాని రికవరీ కోసం ప్రేక్షకుల్ని ఇబ్బంది పెట్టడం ఎందుకు. చావుకి భయపడని వాడు దేనికీ భయపడడు. మేం ఎక్కడున్నా భారతీయుల కోసం మరీ ముఖ్యంగా తెలుగు వాళ్ల కోసం పనిచేస్తూనే ఉంటాం" అంటూ ఐబొమ్మ పోస్ట్ పెట్టింది.



# రాజమౌళి నుంచి చాలా నేర్చుకుంటున్నా

సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29 గురించిన ప్రతి అప్‌డేట్ వెబ్‌లో హాట్ టాపిక్‌గా మారిపోతోంది. ఈ చిత్రం కేవలం టాలీవుడ్‌కే కాదు, ఇండియన్ సినిమా చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలుస్తుందనే అంచనాలు మొదటి రోజు నుంచే ఏర్పడ్డాయి.తాజా సమాచారం ప్రకారం, నవంబర్ 15వ తేదీ సాయంత్రం 7 గంటలకు హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీ నుంచి ఈ చిత్రానికి సంబంధించిన గ్రాండ్ టీజర్ లాంచ్ ఈవెంట్‌ను అతి ఘనంగా నిర్వహించనున్నారు మేకర్స్. ఈ వేడుకకు దేశం నలుమూలల నుండి అభిమానులు హాజరుకానుండగా, సుమారు 50,000 మందికి పైగా ప్రేక్షకులు ప్రత్యక్షంగా పాల్గొననున్నారని అంచనా.

ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృత స్థాయిలో అందరికీ చేరవేయడం కోసం ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫార్మ్‌లు జియో సినిమా మరియు హాట్‌స్టార్‌లు ఈ ప్రత్యక్ష ప్రసార హక్కులను సొంతం చేసుకున్నాయి. రామోజీ ఫిల్మ్ సిటీ మొత్తం ఈవెంట్ కోసం ప్రత్యేకంగా అలంకరించ బడుతున్నదని, దేశంలోనే అతి పెద్ద ప్రీ-టీజర్ లాంచ్ ఈవెంట్‌గా నిలవబోతోందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి.తాజాగా ప్రియాంక చోప్రా తన అభిమానులతో "ఆస్క్ మీ ఎనీథింగ్" సెషన్‌లో పాల్గొని, కొన్ని ఆసక్తికర విషయాలను పంచుకుంది. ముఖ్యంగా దర్శకుడు రాజమౌళి గారితో పనిచేయడం తన కెరీర్‌లో ఒక గొప్ప అనుభవమని చెప్పిన ఆమె, ఆయన సహకారంతో తాను తెలుగు భాషను చాలా క్లియర్‌గా మాట్లాడగలుగుతున్నానని ఆనందం వ్యక్తం చేసింది.తెలుగు తన మాతృభాష కాకపోయినా, తన డైలాగ్స్ తానే చెప్పుకోవడానికి ప్రయత్నిస్తున్నానని, రాజమౌళి గారి పర్యవేక్షణలో తాను చాలా నేర్చుకుంటున్నానని ప్రియాంక తెలిపారు. ఆమె మాటల్లో, "రాజమౌళి సర్ ఒక విజనరీ. ఆయన సెట్‌లో ఉన్నప్పుడు ప్రతి ఒక్కరు ఆయన చెప్పిన మాటకు ప్రాధాన్యత ఇస్తారు. ఆయన అనుమతి లేకుండా ఎవరూ సినిమాలోని ఒక్క సీన్ గురించీ బయటకు చెప్పరు," అని చెప్పింది. అయితే, గతంలో ప్రభాస్ - రానా లాంటి హీరోలు బాహుబలి సెట్లో, అలాగే ఎన్టీఆర్ - రామ్ చరణ్ లాంటి స్టార్స్ ఆర్ఆర్ఆర్ షూటింగ్ సమయంలో కూడా ఒక్క విషయం బయటకు వెల్లడించలేదు. కానీ ఈసారి మాత్రం, ఎస్ఎస్ఎంబీ 29 విషయంలో గ్లోబల్ ఐకాన్ ప్రియాంక చోప్రా కొన్ని రహస్య విషయాలను బయటపెడుతుండటంతో ఫ్యాన్స్‌లో భారీ కుతూహలాన్ని రేకెత్తిస్తోంది.

# బలవంతంగా సీన్స్ చేయించారు

టాలీవుడ్ నటి చాందిని చౌదరి కెరీర్ ప్రారంభంలో ఒక సినిమా యూనిట్ తనపై ఇంటిమేట్ సీన్ చేయాలని బలవంతం చేసిన అనుభవాన్ని బయట పెట్టింది. కథ చెప్పేటప్పుడు కిస్ సీన్ చెప్పలేదని, షూటింగ్‌కు వెళ్లాక ఒక్కసారిగా ఒత్తిడి తెచ్చారని ఆమె తెలిపింది. 'అర్జున్ రెడ్డి' హిట్ కావడంతో అలాంటి సీన్ పెడితే సినిమాకు హైప్ వస్తుందని టీమ్ చెప్పిందట. చేయకపోతే అన్‌ప్రొఫెషనల్‌గా భావిస్తారనే భయం కూడా పెట్టారట. అదృష్టంగా హీరో ఆ సీన్ చేయనని ముందే చెప్పడంతో తనకు రిలీఫ్ దొరికిందని చెప్పింది. నటి కన్సెంట్‌కి ప్రాధాన్యత ఇవ్వాలని నెటిజన్లు ఆమెకు మద్దతు ఇస్తున్నారు.షార్ట్ ఫిల్మ్స్ ద్వారా ఫేమ్ తెచ్చుకుని సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది అచ్చ తెలుగు అమ్మాయి చాందినీ చౌదరి . 2013లో వచ్చిన 'మధురం' షార్ట్ ఫిల్మ్‌లో ఆమె నటన చూసిన ముళ్లపూడి వరా, కె.రాఘవేంద్రరావు 'కుందనపు బొమ్మ' అనే మూవీలో అవకావమిచ్చారు. కొన్ని కారణాల వల్ల ఆ సినిమా ఆలస్యమై 2015 జనవరిలో ప్రారంభమైంది. దీంతో అదే ఏడాది 'కేటుగాడు' చిత్రంతో టాలీవుడ్‌కి హీరోయిన్‌గా పరిచయమైంది. అంతకుముందు ఆమె లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్, ప్రేమ ఇష్క్ కాదల్ సినిమాల్లో చిన్న పాత్రలు పోషించింది. ఆ తరువాత బ్రహ్మోత్సవం, శమంతకమణి సినిమాల్లో కూడా నటించింది. 2020లో సుహాస్ సరసన 'కలర్ ఫోటో' సినిమాలో ఆమె నటనకు మంచి మార్కులు పడ్డాయి. సమ్మతమే, గామి, మ్యూజిక్ షాప్ మూర్తి, యేవమ్, డాకు మహారాజ్ చిత్రాల్లోనూ నటించి మెప్పించింది.తాజాగా 'సంతాన ప్రాప్తిరస్తు' మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ బ్యూటీ ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. ఓ సినిమా షూటింగ్ సందర్భంగా ఇంటిమేట్ సీన్స్ చేయాలని తనను ఎలా బలవంతం చేశారో చెప్పుకొచ్చింది. "నాకు కథ చెప్పినప్పుడు ఎక్కడా రొమాన్స్ సీన్స్ గురించి చెప్పలేదు. అది నాకు రెండో సినిమా మాత్రమే. కథ నచ్చి ఓకే చేశా. కానీ షూటింగ్‌కి వెళ్లాక కిస్ సీన్ చేయాలని చెప్పడంతో షాకయ్యా. ఆ టైమ్‌లో అర్జున్ రెడ్డి బ్లాక్‌బస్టర్ అవడంతో మా టీమ్‌కి కూడా అలాంటి సీన్స్ పెడితే మూవీకి హైప్ వస్తుందని అనిపించింది. 'ఇది ట్రెండ్ ఇలా చేస్తే సినిమా బాగా వర్కౌట్ అవుతుంది' అంటూ నన్ను ఒత్తిడి చేయడం మొదలుపెట్టారు. చెప్పినట్లు చేయకపోతే కొత్త అమ్మాయి మాట వినడం లేదన్న ప్రచారం జరిగి కెరీర్‌కి ఇబ్బంద కలుగుతుందని భయపెట్టారు. ఆ సమయంలో ఎంతో మానసిక ఒత్తిడి అనుభవించా. సినిమా ఇండస్ట్రీలోకి అప్పుడే కొత్తగా రావడంతో నా పేరు చెడిపోతుందేమోననిచాలా టెన్షన్ పడ్డా".అయితే కెరీర్ గురించి ఆలోచించుకుని నేను ఆ సీన్ చేయాలా? వద్దా? అన్న సందిగ్ధంలో ఉండగా ఆ హీరో నా కంఫర్ట్‌ని ఆలోచించుకుని తానే ఆ సీన



చేయనని చెప్పేశాడు. అసలు తాను అలా చెబుతాడని నేను అనుకోలేదు. అతడి మాటతో నేను ఊపిరి పీల్చుకున్నాను. హీరో ఆ నిర్ణయం తీసుకోకపోతే నేను బలవంతంగా అయినా ఆ సీన్ చేయాల్సి వచ్చేది" అని చాందిని భావోద్వేగంతో చెప్పింది. ఆ అనుభవం తర్వాత తాను ఏ సినిమా చేయడానికైనా ముందు ప్రతి సీన్ గురించి వివరంగా అడుగుతానని, షూటింగ్ సమయంలో సీన్ మార్చి చెబితే నో చెప్పేస్తానని వెల్లడించింది. ప్రేక్షకులు ఎప్పుడూ కంటెంట్‌ని చూస్తారు. కేవలం కిస్ సీన్లు, రొమాన్స్ సీన్లు ఉంటేనే సినిమా హిట్ అవుతుంది అనుకోవడం కరెక్ట్ కాదు' అని చాందిని స్టేట్‌మెంట్ ఇచ్చింది. చాందిని కామెంట్స్ సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# మాస్ ఈజ్ బ్యాక్..

మరికొన్ని రోజుల్లో బాలకృష్ణ - బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న "అఖండ 2" నుంచి మొదటి ఆడియో సింగిల్ రిలీజ్ కానుంది. ఇప్పటికే ఈ సినిమాపై ఫ్యాన్స్‌లో ఎక్సైట్మెంట్ ఎక్కడికో వెళ్లిపోయింది. అయితే ఇప్పటిదాకా యూనిట్ నుంచి పెద్దగా ప్రమోషనల్ కంటెంట్ రాలేదు. ఇప్పుడు ఆ నిశ్శబ్దాన్ని చెరిపేసే సాంగ్ వస్తోందట. మ్యూజిక్ డైరెక్టర్ తమన్ ఈ సాంగ్ గురించి తెగ ఊరిస్తున్నాడు. "శంకర్ మహదేవన్, కైలాష్ ఖేర్ కలిసి పాడిన ఈ పాటను వింటే నిద్రపట్టదట, ఆ ఎనర్జీ మనలో ప్రవహిస్తుందట. ఇది సాధారణ గీతం కాదు - ఇది శివుడి తాండవం!" అంటూ సోషల్ మీడియాలో ఫైర్ లెవెల్ హైప్ క్రియేట్ చేస్తున్నాడు. తమన్ నుంచి ఇలా వస్తే ఫ్యాన్స్ అంచనాలు ఆకాశాన్నంటడం సహజమే. ఇకపోతే, రిలీజ్ డేట్‌కు కేవలం మూడువారాలు (23 రోజులు) మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ తక్కువ టైమ్‌లోనే అఖండ 2 టీమ్ అన్నీ ఫినిష్ చేసి ప్రమోషన్స్‌ను రాకెట్ స్పీడ్‌లో పూర్తి చేయాల్సి ఉంది. ఎందుకంటే ఇది ప్యాన్ ఇండియా రిలీజ్. కేవలం తెలుగు కాకుండా హిందీ, తమిళం, కన్నడ, మలయాళం మార్కెట్లలో కూడా భారీగా బజ్ క్రియేట్ చేయాల్సిన అవసరం ఉంది. సోషల్ మీడియాలో సినిమా గ్యాప్‌ను "చికిరి చికిరి" సాంగ్ తీర్చేసింది. ఆ పాటకు చరణ్ డాన్స్, ఏఆర్ రెహమాన్ వైబ్స్ కలిసిపోవడంతో నార్త్ నుంచి సౌత్ దాకా వైరల్ అయిపోయింది. ఇప్పుడు ఆ స్థాయిని అఖండ 2 తాండవం సాంగ్ అందుకోవాలి. తమన్ మాటల ప్రకారం పాట ఎక్స్‌ట్రా ఆర్డినరీగా ఉంటే, ఈ సినిమా ప్రమోషన్‌కు అదే స్టార్ట్‌పాయింట్ అవుతుంది. ఇక యూనిట్ లోపల టాక్ ప్రకారం - "సినిమా అవుట్‌పుట్ అద్భుతంగా వచ్చింది" అంటున్నారు. కానీ ఆ ఎమోషన్ పబ్లిక్ కి రీచ్ కావాలంటే, సరైన ఆల్బమ్, టీజర్, ట్రైలర్ చాలా కీలకం. అందుకే రాబోయే మూడు వారాల్లో బోయపాటి, బాలయ్య, తమన్ త్రయం అగ్నిదేవుడి వేగంతో పరిగెత్తబోతున్నారని టాక్. అదే సమయంలో బాలయ్య ఫ్యాన్స్ కూడా సోషల్ మీడియాలో గట్టిగా ఫుల్ స్వింగ్‌లో ఉన్నారు. "మాస్ ఈజ్ బ్యాక్" అంటూ పోస్టులు షేర్ చేస్తున్నారు. 14 రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్ టీమ్ కూడా రిలీజ్ ముందురోజు ప్రీమియర్స్ ప్లాన్ చేస్తోందట. "ఓజీ" తరహాలో స్పెషల్ షోలు వేస్తే హైప్ ఇంకా రెట్టింపు అవుతుందని బోయపాటి టీమ్ భావిస్తోంది. కేజీఎఫ్, పుష్ప, బాహుబలి, కాంతార తరహాలో సీక్వెల్ మొదటి పార్ట్‌ను మించిపోయేలా హిట్టవ్వాలని ఫ్యాన్స్ ఆశలు పెట్టుకున్నారు. "అఖండ 2" అదే స్థాయిలో తాండవం చేస్తే, అది బాలయ్య కెరీర్‌లో కొత్త యుగం అవుతుంది!

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305**, Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**